నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 10, మార్చి 2026 16 పేజీలు





2వ పేజీలో..

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, మార్చి 9



# ఇన్నాళ్లకు.. చర్యలు

2 లో..

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆకస్మిక తనిఖీ !!



విధుల్లో లేని ముగ్గురు డాక్టర్లు, ముగ్గురు సిస్టర్లు సస్పెండ్...

ఆరోగ్యం, పారిశుధ్య పనులపై సంతృప్తి.!!

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు...

జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

**సూర్యాపేట బ్యూరో, మార్చి 9 (ప్రభాతవార్త) :** సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా ఇప్పటికే ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసాయి. ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆసుపత్రిని పలుమార్లు పరిశీలించినప్పటికీ, డాక్టర్లపై కానీ అందులో పని చేస్తున్న సిబ్బందిపై పనితీరు మారలేదు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై ఎప్పుడూ, ఎలాంటి శాఖపరమైన చర్యలు తీసుకోకపోవడంపై, పేద, మధ్యతరగతి పేషెంట్లు పలుమార్లు అసహనం వ్యక్తం చేసి హాస్పిటల్ ముందు నిరసనలు దారుణాలు చేసిన దాఖలాలు చాలానే ఉన్నాయి. గత కొన్ని నెలలుగా పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూన్న ముగ్గురు డాక్టర్లు, ముగ్గురు సిస్టర్లను సస్పెండ్ చేశారు.

# బిఎన్ తిమ్మాపురంలో.. విషాదం







## డీసీఎం,ఆటో ఢీకొని ముగ్గురు వ్యక్తులు దుర్మరణం

**భువనగిరి రూరల్ మార్చ్ 9 ప్రభాతవార్త :** మితిమీరిన వేగంతో వచ్చిన డీసీఎం ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టిన సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని వడపర్తి చౌరస్తా వద్ద సోమవారం చోటుచేసుకుంది.

పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన డొంకెన కేతమ్మ (52) డొంకెన నరేష్ (38) దొంకెను సురేష్( 29) కుటుంబ సభ్యులు తమ సొంత ఆటోలో భువనగిరి నుండి బి ఎన్ తిమ్మాపురం వెళ్తుండగా మార్గమధ్యలో వనపర్తి చౌరస్తా వద్ద గజ్వేల్ నుండి భువనగిరికి వస్తున్న డీసీఎం అతివేగంగా ఆటోను ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన తల్లి ఇద్దరు కొడుకులు మృతి చెందడంతో బియన్ తిమ్మాపురం గ్రామంలో 2లో...

# ధర్మకర్తల మండలి ఏర్పాటుకు జాప్యం ఎందుకు

అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందినప్పటికీ కార్యరూపం దాల్చని వైనం ..

పెరుగుతున్న ఆశాబహుల సంఖ్య ..

కత్తి మీద సాము ల మారిన ధర్మకర్తల మండలి ఏర్పాటు .

తమదైన శైలిలో ముందుకు వెళుతున్న ఉమ్మడి జిల్లా మంత్రులు



16 లో..

## ఇన్నాళ్లకు చర్యలు...

### మొదటి పేజీ తరువాయి..

దీంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే.. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో బయోమెట్రిక్ హాజరును పరిశీలించగా, మొత్తం 50 మంది బోధనా సిబ్బంది, ఇతర సిబ్బంది విధులకు గైర్హాజరైనట్లు కలెక్టర్ గుర్తించారు. దీనిపై తక్షణమే స్పందించిన కలెక్టర్, సంబంధిత విభాగాల అధిపతుల నుండి వివరణ కోరారు. అందులో 44 మంది సిబ్బందికి సంబంధించి హెచ్ఓడిలు సహేతుకమైన కారణాలను తెలియజేశారు. మిగిలిన 6 మందిలో 3 డాక్టర్లు, 3 సిస్టర్లు గైర్హాజరీపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ వారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ, రోగులకు అందిస్తున్న పౌష్టికాహారం పై సంతృప్తి వ్యక్తం చేశారు.. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు పాటించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆసుపత్రిలో సేవలను మరింత ఉన్నత స్థితిలో తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అత్యవసర విభాగంలో సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. నూతనంగా నిర్మించిన ఎం.సి.హెచ్ బ్లాక్ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇది ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కొత్త బ్లాక్ అందుబాటులోకి వస్తే, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన వైద్య సేవలను ఎక్కువ మంది రోగులకు అందించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

మాతా శిశు కేంద్రంలో నెలకు సగటున 240 నుండి 300 ప్రసవాలు జరుగుతుండటంపై సిబ్బందిని అభినందించారు. ఎన్ఐసియు సేవలు చాలా బాగున్నాయని సిబ్బందికి కితాబిచ్చారు. మోకాళ్ళ మార్పిడి, తుంటి మార్పిడి వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్నతీరు పట్ల కలెక్టర్ ప్రశంసించారు. కలెక్టర్ వెంట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ పి.శ్రవణ్ కుమార్, పీడియాట్రిక్ విభాగం ప్రొఫెసర్ మరియు హెడ్ డాక్టర్ ఎస్.శ్రీకాంత్ భట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ జె.మనీషా, డిప్యూటీ సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ అరుంధతి, బి.జనార్దన్, ఆర్ఎంఒలు డాక్టర్ లక్ష్మణ్, వినయ్ ఆనంద్ లు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### మొదటి పేజీ తరువాయి..



ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఫిర్యాదులు ఎక్కువగా ఉన్న శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా చూడాలని చెప్పారు. ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం వివిధ కారణాలవల్ల ఆలస్యమవుతున్నట్లయితే అదే విషయాన్ని మధ్యంతర జవాబు ద్వారా ఫిర్యాదుదారులకు తెలియజేయాలి. ప్రజావాణి ఫిర్యాదులన్నీ ఖచ్చితంగా పరిష్కరించాలని అన్నారు. 30 రోజులకు మించి ఎలాంటి ఫిర్యాదు పెండింగ్ లో ఉండకూడదని, జిల్లా వ్యాప్తంగా ఈ ఫిర్యాదుల సంఖ్య 150 కి మించకూడదని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెండింగ్ ఫైళ్ల జాబితా రూపొందించి ఈ నెల 15 లోపు వాటిని పరిష్కరించాలని చెప్పారు.వచ్చే వారం లోపు పెండింగ్ ఫైల్స్ తో సహా పరిష్కరించిన వివరాలను సమర్పించాలన్నారు. ఇకపై అన్ని కార్యాలయాల ఫైళ్లు ఈ ఆఫీస్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, ఇందుకుగాను ఎన్ఐసి ద్వారా ప్రతి శాఖకు ఒక మెయిల్ ఐడి ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు .ఇక పై మాన్యువల్ గా కాకుండా ఆన్లైన్లోనే ఫైళ్లు సమర్పించాలని చెప్పారు. ప్రజాపాలన ప్రజా ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రోజువారీ కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, సోమవారం జిల్లా వ్యాప్తంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో సహా అన్ని మున్సిపాలిటీలలో 5 కె రన్ మారథన్ నిర్వహించడం జరిగిందని, అలాగే సెగ్రిగేషన్ షెడ్లు, పార్కులపై దృష్టి సారించాలని, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్ లను గ్రామాలలో కచ్చితంగా వినియోగించాలని చెప్పారు.పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లను పూర్తిచేయాలని, ఇంటర్మీడియట్ పరీక్షలపై మండల ప్రత్యేక అధికారులు వారి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. జనగణనలో భాగంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఖరారు చేయాలని ,అలాగే ఎన్యుమరేషన్ సూపర్వైజర్ లను నియమించాలని చెప్పారు. ఉగాది నాటికి సామూహిక గృహప్రవేశాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున గ్రామపంచాయతీ వారిగా గృహప్రవేశాలు చేసే లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా మండలాల ప్రత్యేక అధికారులు చొరవ చూపాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం (125) ఫిర్యాదులు రాగా, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి (72), జిల్లా అధికారులకు సంబంధించి (53) ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ,చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేట, మార్చి 09, ప్రభాతవార్త:**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,పారిశుధ్య కార్మికులతో,కలిసి చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.పట్టణాన్ని పరిశుభ్రంగా అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని,పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ తిమ్మాపురంలో విషాద ఛాయలు

### మొదటి పేజీ తరువాయి..

విషాద ఛాయలు అలుముకొన్నాయి. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం మార్చి 9, ప్రభాతవార్త :**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.వెలుగుమట్ల భూదాన్ భూములకు చెందిన సిరికొండ కళ్యాణి తన ఇల్లు కూల్చేశారని, తనకు ప్రభుత్వం తరఫున అందించే సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ మండలంలో సారధి నగర్ కు చెందిన గాలి నాగేశ్వరమ్మ తాము గత 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఇంటిని రోడ్డు విస్తరణలో తొలగించాలని చూస్తున్నారని, తమకు ఆర్థిక సహాయం చేసి, మరోచోట ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధ రావు గ్రామంలో రైతులు పండించిన మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం పట్టణానికి చెందిన దళిత వర్గీయులు గత ప్రభుత్వంలో 320 మంది లబ్దిదారులకు దళిత బంధు నిధులు మంజూరి అయి ఉన్నాయని, వాటిని తమకు మంజూరు చేసి యూనిట్లు ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

**- కలెక్టర్‌కు వినతి**

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023లో ఖమ్మం నియోజకవర్గంలో మంజూరు చేసిన దళిత బంధు పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున నిధులను తక్షణమే విడుదల చేయాలని వివిధ సంఘాల నాయకులు కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఎన్నికల కోడ్ సమీపించడం వల్ల అప్పట్లో మంజూరైన దళిత బంధు నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుతం సుమారు 150 దళిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని గుర్తు చేశారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరమని అన్నారు. జిల్లాలో దళిత ఉపముఖ్యమంత్రి ఉన్నప్పటికీ దళితుల పట్ల నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పరిపాలనలో దళితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన 150 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఎస్సీ కార్పొరేషన్‌లో ఉన్న నిధులను ఈ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ 150 మంది లబ్దిదారుల జాబితాలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న దళిత కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దళిత బంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు డాక్టర్ ఆరెంపుల వీరభద్రం ,నారమళ్ల వెంకన్న ,నెమలి కిషోర్, మాతంగి అనిల్, కోడి రెక్కల ఫ్రాన్సిస్, గండమల సంగయ్య, కుమ్మరి వెంకటేశ్వర్లు, బాసిపొంగు వెంకటేశ్వర్లు, సిలుమూరు కోటి, ఎడెల్లి బిక్షం, రవి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 9**



నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 8వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ జెర్రిపోతుల భరత్ నో వ ు ఎా ం ం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు మెరుగైన మోలిక సదుపాయాలు అందించేందుకు గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## .22 ఏ రిజిస్ట్రేషన్ ఆక్ట్ ను నిరసిస్తూ ఎమ్మార్వో ఆఫీస్ ముందు బీజేపీ ధర్నా



**యాదగిరిగుట్ట మార్చ్ 09 (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట తాసిల్దార్ కార్యాలయం ముందు 1977 సెక్షన్.22 ఏరిజిస్ట్రేషన్ ఆక్ట్ ను నిరసిస్తూ ఎమ్మార్వో ఆఫీస్ ముందు బీజేపీ ఆధ్వర్యంలో సోమవారంధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ గతంలో బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వాలు కేవలం ప్లాట్ మాత్రమే కేటాయించడం జరిగిందని వాటిలో ప్రజలు కష్టార్జితంతో ఇళ్లు నిర్మించుకున్నారని ఆయన అన్నారు. అలా కట్టుకున్న ఇళ్లను వారి అవసరార్థం అనగా ఆరోగ్యరిత్యా, పిల్లల వివాహాల కొరకు పై చదువుల కొరకు అమ్ముకొని జీవనం కొనసాగించారు. కానీ కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఆక్ట్ 1977 సెక్షన్ 22బ ప్రకారం అట్టి ఇండ్లని నిషేధ జాబితాలు పెట్టడం జరిగింది దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. యాదగిరిగుట్ట లోని బీసీ కాలనీ, ఇందిరా కాలనీ, ఎస్సీ కాలనీ బేడ బుడగ జంగాల కాలనీలో కూడా ఈ విధమైనటువంటి నిషేధం ఉండడం వలన వారు ఇంటి క్రయవిక్రయాలు చేయలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఇట్టి ఆక్ట్ ని సవరించి 760 ఇండ్లని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబాలతో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ రాజ్యం పేదల రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ ఆక్ట్ ద్వారా ప్రజలు మరింత ఇబ్బంది గురి చేస్తుందని ఆయన అన్నారు. వెంటనే ఇట్టి ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలని భారత జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి ఇండ్లను ప్రభుత్వం ప్రభుత్వం కూల్చదు అని చెబుతున్నప్పటికీ కూడా గత వారం రోజుల క్రితం ఖమ్మంలో ఎటువంటి ఇంటిమేషన్ లేకుండా కోర్టు పోయే అవకాశం లేకుండా శని ఆదివారాల్లో కూల్చివేశరని ఆయన అన్నారు. 760 ఇండ్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. ముగ్గురు మంత్రులు ఉన్నటువంటి ఖమ్మం జిల్లాలోనే ఆ విధంగా జరిగితే కేవలం ఒక ఎమ్మెల్యే ఇచ్చే భరోసా ఎంతవరకు నమ్మొచ్చు అని వారు ప్రశ్నించారు. లీలితి బిర్లా ఐలయ్య ఇప్పటికైనా మాయ మాటలు చెప్పడం ఆపాలని ఆయన సూచించారుమీకు చేతన ఐతే రేపు పొద్దున సబ్ రిజిస్టర్ఆఫీస్ దగ్గరికి వచ్చి ఇవన్నీ రిజిస్ట్రేషన్ చేయించాలని ఆయన తెలిపారు .బేషరతుగా ఇట్టి ఇండ్లని రెగ్యులరైజ్ చేసి క్రయ విక్రయాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడా బాబులకు ఇచ్చినటువంటి వేల ఎకరాలు అన్యాక్రాంతమవుతుంటే పట్టించుకునే నాధుడు లేడని, కానీ పేదల ఇళ్లకు మాత్రం అన్యాక్రాంతం కావొద్దు అని సాగు చెబుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మండల అధ్యక్షుడు గుంటుపల్లి మహేశ్వరి సత్యనారాయణ జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమోళి గంధ మల్ల మహేష్ గోపగాని ప్రసాద్ టౌన్ జనరల్ సెక్రటరీ జేల్లా భానుచందర్ కౌన్సిలర్లు బోడ రాధ సురేష్ కర్రె మాధవి కార్యదర్శులు ఆవుల సత్యనారాయణ పరుగుల సురేష్ దొమ్మాట ప్రభాకర్ సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి రంగా సత్యం అశోక్ శ్యాంసుందర్ బందారపు మల్లేష్ బుచ్చి బాబు, శ్రీశైలం అజయ్, వంశీ ,నరేష్ ,వీరేందర్ ,శ్రీనాథ్ ,శ్యామ్ ,లక్ష్మయ్య ,కొన్నె ప్రశాంత్ ,గోవర్ధన్ ,కోల విక్రం ,శేఖర్ సాయి, పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ



**తుర్కపల్లి ,మార్చి 9 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆశ్రయం ఇన్నావేషన్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుండి జరుగు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని, విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ జానీ ఆఫ్జన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి, ఉపాధ్యాయులు, ఆశయం ఇన్నోవేషన్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ చీర్ల మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**తుర్కపల్లి, మార్చి 9 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ సోన్నాయిల రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధిహామీ నిధుల ద్వారా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల బాలయ్య, వార్డు సభ్యులు సొల్లేటి రాజు, తోడేటి సత్యనారాయణ, తిరుమల నరేష్ ,తుడుము లావణ్య, కొడాలి లత ,పిడుగు కావ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## బస్సు ఢీ కొని మహిళ మృతి

**మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త**



బస్సు ఢీ కొని మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం మిర్యాలగూడలో జరిగింది. మిర్యాలగూడ మండలం జటావత్ తండా గ్రామానికి చెందిన రమావత్ విజయ దేవరకొండ వెళ్లే క్రమంలో బస్సు ఎక్కుతుండగా ఒక్కసారిగా బస్సు కదిలించడంతో బస్సు కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం పోయిందఅంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న టూ టౌన్ సిఐ జెట్టి సోమ నరసయ్య తెలిపారు .

## అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**అనంతగిరి మార్చి 09 ప్రభాత వార్త:**

ప్రభుత్వ నుండి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని చనుపల్లి గ్రామ శివారులోని పాలేరు వాగు నుండి ఖమ్మం జిల్లా జెక్కపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక కోటయ్య అనుమతి లేకుండా ఇసుకను ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నారని సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ప్రభుత్వ నుండి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలేరు వాగు నుండి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక రవాణాదారులు తప్పనిసరి ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.



# నేరాలు-దారుణాలు

## కారు అదుపుతప్పి ఒకరు మృతి



**అనంతగిరి మార్చి 09 ప్రభాత వార్త:**

కారు అదుపుతప్పి ఒకరు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ శివారులోని ఖమ్మం టూ కోదాడ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్సై ఎం నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా, మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన షేక్ మోలానా (47) వృత్తి రీత్యా తాపీ మేస్త్రి చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ జగ్గయ్యపేటలోని ఓ ఫంక్షన్ లో పాల్గొనేందుకు తన స్నేహితులు అశోక్, నరేష్ తో కలిసి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మండలంలోని శాంతినగర్ గ్రామ సమీపంలో అశోక్ కారును అతివేగంతో నడపడంతో అదుపుతప్పి కల్వర్టుకి ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి బలమైన గాయాలు కావడంతో నేలకొండపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మోలానా కు బలమైన గాయాలు కావడంతో మృతి చెందాడు. స్నేహితులు అశోక్, నరేష్ గాయాలు అవ్వడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రుకు తరలించారు. మృతుడి సోదరుడు షేక్ హుస్సేన్ బి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు నవీన్ కుమార్ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**తుర్కపల్లి ,మార్చి 9 ప్రభాతవార్త**



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మండల సి ఆర్ పి భాస్కర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మొదటి రోజు పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఈనెల 16వ తేదీన జిల్లా కేంద్రంలో 20వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వేతనాలు చెల్లించడంతోపాటు గత 20 సంవత్సరాలు 29 రోజుల సమ్మె కాలపు వేతనాలని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎం ఐ ఎస్ నమిత డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాస్ ,సిఆర్పి వీరస్వామి, చందర్, శారద, మెసెంజర్ జహంగీర్ పాల్గొన్నారు

## ప్రహరీ గోడ పనులు ప్రారంభం

**రాజాపేట, మార్చి 9 ప్రభాతవా**

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మండలంలోని కుర్రారం ప్రైమరీ స్కూలుకు ఎస్.డి.ఎఫ్. (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) 5 లక్షల విధులతో మంజూరైన ప్రహరీ గోడ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బొడ్డు భాస్కర్ ఉప సర్పంచ్ రావి కొండల్ రెడ్డి, వార్డు నెంబర్లు, ఎండి యూసుఫ్, ఎర్రగుంట ప్రభాకర్, మేడి స్వరూప, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు యాదగిరి మాజీ సర్పంచ బాల్ద చంద్రయ్య మాజీ ఉపసర్పంచ్ భూత్కూరి నరసింహారెడ్డి, కత్తుల అంజిరెడ్డి, నీల నరసయ్య, మేడి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్థీవ దేహానికి మాజీ ప్రభుత్వ విప్ నివాళి

**తుర్కపల్లి, మార్చి 9 ప్రభాతవార్త**

రుస్తాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సవిరెడ్డి బాల్రెడ్డి మరణించడంతో ఆయన పార్థవ దేహానికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

## సమ్మె కాలపు వేతనం చెల్లించాలి

**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త :**



టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ కేజీబీవీ, యు ఆర్ ఎస్ ,సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటంలో భాగంగా నేడు పాఠశాల స్థాయిలో మధ్యాహ్న భోజన సమయంలో కేజీబీవీ నడిగూడెం మండల విద్యా వనరుల కేంద్రం ముందు నల్ల బ్యాడ్జీలతో.. నిరసన ప్రదర్శన చేశారు. ఇందులో భాగంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించవలసిన 29 రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే చెల్లించాలని, మినిమం టైమ్ స్కేలు తో ఆ పోస్ట్ కి సంబంధించిన వేతనం చెల్లించాలని ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే 16వ తేదీన నిర్వహించే జిల్లా డివిజన్ స్థాయి నిరసన ప్రదర్శనలు 20 తేదిన నిర్వహించు చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు శ్రీధర్, బాబు, సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా నాయకులు నందిగామ రామారావు ,మండల ఆద్యక్షులు గురుస్వామి ,ప్రధాన కార్యదర్శి అంజన్ ,ఉద్యోగులు రాజశేఖర్, నాగరాజు ,షకీర్ అలీ బేగ్ కేజీబీవీ ఎస్ఓ వెంకటరమణ ఉపాధ్యాయ బృందం, టీఎస్ యుటిఎఫ్ సంఘ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిల్లంచర్ల ఆశయ సాధనకు కృషి చేయాలి



**మునగాల, మార్చి 9, ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మీ ఆశయ సాధన కోసం వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన చిల్లంచర్ల వరలక్ష్మి సంతాప సభ నిర్వహించారు. తొలుత సిపిఐ పార్టీ , వివిధ రాజకీయ పార్టీలు నాయకులు కార్యకర్తలు చిల్లంచర్ల వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిల్లంచర్ల వరలక్ష్మి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు ఆమె ఎల్లప్పుడూ భర్త అడుగుజాడల్లో నడుస్తూ స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తూ వెన్నుదన్నుగా నిలిచారన్నారు. అనంతరం నిరుపేద మహిళలకు ఆమె జ్ఞాపకార్థం చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ నాయకులు నంద్యాల రామిరెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, పైడిమరి వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, సత్తిబాబు, కోళ్ల ఉపేందర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఐ పార్టీ నాయకులుసిహెచ్ సీతారాం, మామిడి చిన్న రాములు, రాఘవరెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు అర్వపల్లి శంకర్, ఒరుగంటి రవి, ఎల్వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త :**

స్థానిక ఎం ఆర్ సి భవనం లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ తదితర సామాగ్రిని సోమవారం మండల విద్యాశాఖ అధికారి వనం సత్యనారాయణ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణ శ్రీనివాస్ ఉపాధ్యాయులు నాగరాజు, రామదాసు, ఎంఐ ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, సీఆర్పీలు నందిగామ రామారావు, గురుస్వామి కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్ మెసెంజర్ అంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో కిట్స్ విద్యార్థినుల ప్రతిభ...



**.... కోదాడ, మార్చి 9, ప్రభాతవార్త:**

కరాటే ఛాంపియన్షిప్ పోటీలో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని చిలకలూరిపేటలో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలో కరాటే లోని కట విభాగం లో కిట్స్ కళాశాల బీటెక్ మొదటి సంవత్సరం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతున్న మల్లూరి అంజలి మొదటి బహుమతి గా కరాటే ట్రోఫీ, ప్రశంసా పత్రం అందుకున్నారు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదువుతున్న జోగి రవళి ద్వితీయ బహుమతి, కరాటే లోని కుమితే ఫైటింగ్ విభాగం లో తృతీయ బహుమతి గా కరాటే ట్రోఫీ మరియు ప్రశంసా పత్రం అందుకున్నట్లు తెలిపారు. కరాటే లో విజేతలుగా బహుమతులు అందుకున్న విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, వివిధ విభాగాదీపతులు, కరాటే మాస్టర్ మాధవి లత లు అభినందించారు.

## విద్యకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం



**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త:**

విద్యకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని స్థానిక సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ ఈనెల 14 నుండి వార్షిక పరీక్షలు రాయనున్న విద్యార్థులకు కలెక్టర్ నిధులనుండి కేటాయించిన పరీక్షా సామాగ్రిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని,నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు,గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ ప్రాంతంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో పాఠశాలల మౌలిక సదుపాయాలకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు మహేందర్, ప్రసాద్, కాసాని గోపీనాథ్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ,ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విశ్వ మహిళ బాపు బొమ్మ అవార్డు స్వీకరణ

**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పర్యాటక శాఖ సహకారం తో దివ్యవాణి క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో దివ్య వాణి నేతృత్వంలో హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విశ్వ మహిళ బాపు బొమ్మ 2026 పురస్కారం నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన మందుల మంగమ్మ ను వరించింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅధితిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆమె ను శాలువ, బాపు బొమ్మ మెమొంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లో పుట్టి మొక్కవోని దీక్షతో ఏక కాలంలో ఐదు ఉద్యోగాలు సాధించడం హర్షనీయం అన్నారు. ఎందరికో ఆదర్శం అని పేర్కొన్నారు. అనంతరం దివ్యవాణి 5 వేల రూపాయలు కానుక అందించారు. ఈ కార్యక్రమం లో మెగాస్టార్ చెల్లలు, కృష్ణంరాజు, సతీమణి, టీవీ యాంకర్స్, ప్రముఖులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల నిరసన



**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త:**

సమగ్ర శిక్ష , కేజీబీవీ ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం భోజన విరామ సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు , కేజీబీవీ ఉపాధ్యాయులు ఉద్యోగులు నడిగూడెం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష కేజీబీవీ ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే మంజూరు చేయాలని పనిచేస్తున్న పోస్టులో ఉన్న జీతానికి మినిమం బేసిక్ పే ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్యుటిఎఫ్ మండల కోశాధికారి పి శ్రీధర్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ బాబు సమగ్ర శిక్ష ఉద్యోగులు రాజశేఖర్, గురుస్వామి, గోవర్ధన్, రామారావు, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభం

**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త:**



మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల 1 లో పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతులను సోమవారం ఎంఈఓ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న వస్తు సామాగ్రిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ, ఉపేందర్, ఉపాధ్యాయులు ఓంకార్, నాగమణి, నరసయ్య, మీరా, నాగమణి, పూజ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేయడం అమానుషం

**నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త :**

మండలంలోని కరివిరాల గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించట్లేదని సిపిఎం పార్టీ కరివిరాల గ్రామ శాఖ కార్యదర్శి కేశగాని భద్రయ్యపై అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు అమానుషంగా కాంక్రీట్ తో దాడి చేయడాని సిఐటియు నడిగూడెం మండల కన్వీనర్ మల్లెల వెంకన్న తీవ్రంగా ఖండించారు. దాడులు దౌర్జన్యాలతో సిపిఎం పార్టీని ఎవరు ఏమి చేయలేరని ఆయన అన్నారు. ఏ గ్రామంలోనైనా అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు భద్రయ్య పై దాడికి పాల్పడిన టిఆర్ఎస్ నాయకుడు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. గ్రామాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కే జానీ మియా,కాసాని ఎల్లయ్య, గంట పొంగు పేరయ్య, మామిడి తిరపయ్య, పాతకోట్ల మహేష్, దున్న రవి, మిట్ట గడుపుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తా

**త్రిపురారం, మార్చి 9. ప్రభాతవార్త:.**



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేసే దిశలో భాగంగా అందరికీ అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తానని మండల వైద్యాధికారి డాక్టర్ చింతపల్లి వనిత అన్నారు. ఇప్పటివరకు ఇక్కడ వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ మాలోతు సంజయ్ బదిలీపై మిర్యాలగూడ మండలం చింతపల్లి కాలనీ బస్తీ దవా ఖానకు మెల్లగా ఆయన స్థానంలో మండల వైద్యాధికారిగా ఇటీవల బదిలీపై త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఆమె స్థానికంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరు ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు వైద్యారోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధులు, ప్రస్తుత వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాధారణ ప్రసవాలను ప్రోత్స హించేందుకు కృషి చేస్తూ, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, రక్తహీనత, వ్యాక్సిన్ అందజేయడం, అవసరమైన చోట వైద్య పరీక్షలు నిర్వహించి మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సాధించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట సి హెచ్ ఓ మాతంగి వెంకయ్య, సిబ్బంది కమలమ్మ, యాదమ్మ, గోపాల్ రెడ్డి, నళి నీకాంత్ తదితరులున్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరసన

**గుర్రంపోడు, మార్చి 9, ప్రభాతవార్త:**



కేజీబీవీ,యుఆర్ఎస్ మరియు సర్వ శిక్ష లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మొదటి దశ పోరాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో గుర్రంపోడు మండల కేంద్రంలోని కేజీబీవీ మరియు మండల వనరుల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫేడరేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ శ్రమ దోపిడీకి గురి అవుతున్న కేజీబీవీ ఉపాధ్యాయులకు మరియు సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వారికి టైం స్కేల్ మంజూరి చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గుర్తించి హెల్త్ కార్డ్స్ ఇచ్చి, గత సంవత్సరం చేపట్టిన సమ్మె కాలానికి తక్షణమే వేతనం మంజూరు చేయాలని లేని పక్షంలో తదుపరి కార్యాచరణలో భాగంగా 16 మార్చి రోజున జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు, అనంతరం అసెంబ్లీ ముట్టడి చేపట్టడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, సృజన కే.వెంకటేష్, ఐఎంఎస్ కోఆర్డినేటర్ రమేష్, సిఆర్పి వెంకటేశ్వర్ రెడ్డి, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

**పెద్దవూర మార్చి 9 ప్రభాతవార్త**



ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్ అన్నారు. సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. వేసవి సమీపిస్తున్నందున ప్రజలు తాగునీటిని వృధా చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉప సర్పంచ్ ఎల్లయ్య యాదవ్, వార్డ్ మెంబర్లు కట్టబోయిన నరేష్, ఆడెపు సైదులు,బాలు కమ్మి నాయకులు జటావత్ పంతు నాయక్, రమేష్ ,చిన్న పాక రమేష్ ,గొర్ల మహేష్ యాదవ్,చందు,జైహింద్, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి

**హాలియా, ప్రభాతవార్త,**



మార్చి 9: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, నిధులను సమర్థవంతంగా వినియోగించుకొని హాలియా మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ శ్రమ యాదవ్, కౌన్సిలర్లు నగరకంటి అన్నపూర్ణ, కడమంచి ప్రమీల, చిట్టిపోలు శ్రీదేవి, బొంగరాల యేసు రాజు, గౌహార్ జబీన్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ, ప్రసాద్ బాబు, ఎడవల్లి మేరి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు. హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారి అధ్యక్షతన నేడు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించబడింది.పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, త్రాగునీరు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి గారు, మున్సిపల్ కమిషనర్ శ్రీ అల్లా శ్రీనివాస రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ గౌనీ రాజా రమేష్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు 2 వ వార్డు కౌన్సిలర్ న నకిరేకంటి అన్నపూర్ణ, 4 వ వార్డు కౌన్సిలర్ కడమంచి ప్రమీల, 5 వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి, 6 వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు, 8 వ వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్ 9 వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు 10 వ వార్డు కౌన్సిలర్ పిల్లి చంద్రకళ, 11 వ వార్డు కౌన్సిలర్ డి. ప్రసాద్ బాబు, 12 వ వార్డు కౌన్సిలర్ ఎడవల్లి మేరీ, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ మరియు పట్టణ ప్రముఖులు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేయాలని మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని మున్సిపల్ ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## 5కే రన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 9:**




ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం హాలియా మున్సిపాలిటీ లో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కడమంచి ప్రమీల శ్రీను, చిట్టిప్రోలు లు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల యేసు రాజు, మహమ్మద్ గౌహర్ జబీన్ మజహార్ ,చెరుకుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దేపావత్ ప్రసాద్ నాయక్, ఎడవెల్లి మేరి రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకుడాల ఆంజనేయులు, గడ్డం రమణయ్య, కాతోజు ఎల్లయ్య చారి, గౌస్, వసంత్ కుమార్, సునీల్, రమేష్, శోభన్, ఉదయ్. మున్సిపల్ అధికారులు,సిబ్బంది, స్కూల్ పిల్లలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## వాటర్ ట్యాంక్ ను తొలగించాలని కమిషనర్ కు వినతి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 9:**



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో మూలమలుపు వద్ద ప్రమాదాలకు అడ్డుగా మారి నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకును తొలగించి రహదారిని విస్తరించాలని వార్డు ప్రజలు సోమవారం హాలియా మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా డ్రైనేజీ సమస్య, మిషన్ భగీరథ నల్ల నీటిని ప్రతి ఇంటికి అందే విధంగా చూడాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కారంపూడి సత్యనారాయణ రాజు ,నంద్యాల ముత్యంరెడ్డి, యాదయ్య, మణి, అంజి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు అగ్నిమాపక భద్రత పై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

**పెద్దవూర మార్చి 9 ప్రభాతవార్త**



వెల్మగూడెంలోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో హాలియా కార్యాలయానికి చెందిన అగ్నిమాపక, భద్రతా అధికారులు అగ్నిమాపక భద్రతా ప్రదర్శనను నిర్వహించారు.. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్నందున అగ్నిమాపక భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు అగ్నిమాపక భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిబ్బంది మరియు విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.

## మూడో వార్డు కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 9:**

హాలియా మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు కుందూరు వెంకటరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, పుర ప్రముఖులు కాకునూరు పెదనారాయణ, మల్లి రెడ్డి లింగారెడ్డి, చిన్నారాయణ ముజ్జ శ్రీహరి, శివరామయ్య, రావిళ్లా చెన్నయ్య, శ్రీనివాసచౌదరి, కొంగరి రమణయ్య, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, వెంపటి శ్రీను, బాబుద్దీన్, మస్తానరావు, మాలకొండయ్య, చింతే లక్ష్మణరావు, గోవిందరావు, మణి మేస్త్రి, సునీల్, శ్రీను, సుధీర్, ఖలీల్,మొహమ్మద్ పర్వేజ్, రావి శివ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**చండూరు, మార్చి9, ప్రభాతవార్త:**

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం చండూరులో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిరక్ష్య వైఖరికి నిరసనగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మొదటిరోజు మండల స్థాయిలో నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అదేవిధంగా ఈనెల16న జిల్లా కేంద్రంలో, 20న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేలు వేతనాలు చెల్లించడంతోపాటు, గత సంవత్సరంలో 29రోజుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఐఎస్ కె..రవికుమార్, కంప్యూటర్ ఆపరేటర్ చారి సిఆర్‌పిలు సైదులు, స్వామి, మహేష్, మెసెంజర్ సాయిలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలి

**కొండమల్లేపల్లి, మార్చి9, ప్రభాతవార్త:**



ప్రకృతిని సృష్టించిన పరమాత్మ దేవుడినే ఆరాధించాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి సభ్యులు అన్నారు. మార్చి 19న రాబోవు యుగాది పండుగ పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించిన 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను, త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను 'త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా కమిటి సభ్యుడు పగిడిమర్రి వెంకటేశం సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుగాది పండుగ గొప్పతనమును శాస్త్రబద్ధంగా వివరించారు. వారు మాట్లాడుతూ 6 ఋతువులు, ఈ సకల చరాచర ప్రకృతిలను సృష్టించిన ఆ దేవుడిపై భక్తి కలిగి, యుగాది రోజున సృష్టికర్త అయిన పరమాత్మను కృతజ్ఞతతో ప్రార్థించి గుర్తు చేసుకోవాలి అని అన్నారు. యుగాది అంటే యుగానికి ఆది అని, దేవునిచేత ఆదివారం ఈ సృష్టి ఏర్పడింది కాబట్టి మొట్టమొదటి పండుగ యుగాది అని తెలిపారు. పూర్వం యుగాదిరోజు ఆరు గుణాలకు ప్రతీకగా షడ్రుచుల ప్రసాదం ను తయారుచేసి దైవం ముందర ఉంచి మాలోని గుణాల మాయను తీసివేసి మోక్షానికి దగ్గర చేయమని ప్రార్థించేవారని, తర్వాత భక్తితో ఉగాది ప్రసాదంను స్వీకరించేవారని తెలిపారు. యుగాది ప్రసాదం రాను రాను యుగాది పచ్చడిగా మారిందని, ప్రసాదం అని పిలవడం పద్దతిగా ఉంటుందని, ఆ విదంగానే చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మేకల చంద్రమోళి, చక్రధర్, పరమేష్, రంగారెడ్డి, సైదులు, కమలాకర్ , శంకర్, వెంకటమ్మ, సరిత పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**కట్టంగూర్, మార్చి 9, ప్రభాతవార్త,**

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ సూచించారు. కట్టంగూరు మండలం పామనగుండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆసరా సంస్థ ఆధ్వర్యంలో వార్షిక పరీక్షల సామాగ్రిని గ్రామ సర్పంచి వడ్డే మాధవి సైదిరెడ్డితో కలిసి సోమవారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి వడ్డే మాధవి సైదిరెడ్డి, సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని భవిష్యత్తుల్లో ఈ మార్కులు ఎంతో కీలకమని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ బండారు నవనీత, వార్డ్ నెంబర్ కారంపూడి సాయికుమార్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు వి.రాఘవ, బెల్లి ఆంజనేయులు, శ్రీనివాస్, అలీమ్, స్వపదరి , విజయ రాణి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పివి టీకా



**మర్రిగూడ, మార్చి 9, ప్రభాతవార్త :**

గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పివి టీకా ఇవ్వడం జరుగుతుందని పిహెచ్సి వైద్యాధికారులు తెలిపారు. 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలు పూర్తి అయిన బాలికలకు ఈ టీకా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్పీవీటికా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ టీకా పై ఎలాంటి అపోహలు అవసరం లేదని ప్రతి బాలికకు బాధ్యతతో తల్లిదండ్రులు వ్యాక్సిన్ ఇప్పించాలని దీనివల్ల గర్భాశయం క్యాన్సర్ ను నివారించడం జరుగుతుందని వివరించారు. ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలు అవగాహన అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందించడంలో ముఖ్యపాత్రను పోషిస్తాయన్నారు గర్భాశయ క్యాన్సర్ ను నివారించడమే లక్ష్యం అని, అందుకోసం బాలికలకు ఈ టీకా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ సి ఆర్ ఎం ఓ డాక్టర్ అరుణతార, పి హెచ్ సి వైద్యాధికారి శాలిని, డా. రుబీనా, సూపర్వైజర్లు ఫార్మసిస్ట్, ఏ ఎన్ ఎం లు, బాలికలు, పాల్గొన్నారు.

## వైన్ షాపు నిర్వాహకులపై చర్య తీసుకోవాలి

**.. మర్రిగూడ మార్చి 9 ప్రభాత వార్త**

మండల కేంద్రంలోనీ వైన్ షాపుల నిర్వాహకులపై చట్టపరంగా చర్య తీసుకోని తగు న్యాయం చేయకూర్చాలని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండల కేంద్రానికి చెందిన పిట్టల చంద్రమోళి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్ షాపుల యజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉన్నారని, తమ సొంత భూమిలో వైన్ షాపులకు వచ్చే కస్టమర్లు మలమూత్రాలను వదిలేస్తూ ప్లాస్టిక్ గ్లాసులు బీర్ సీసాలను పడవేస్తూ దుర్గంధం సృష్టిస్తున్నారని అడిగితే దుర్గా వైన్స్ యజమాని, నిర్వాహకులు తనపై చేయి చేసేసుకుని దౌర్జన్యంగా దుర్భాషలాడారని ఆరోపించారు. మర్రిగూడ మండల కేంద్రంలో వైన్ షాపుల నిర్వహణ ప్రమాద భరితంగా ప్రజలకు ఆటంకంగా రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారాయని వెంటనే ఎక్సైజ్ అధికారులు పోలీసులు విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి టిప్పర్ దగ్ధం



**చండూరు రూరల్, మార్చి9, ప్రభాతవార్త:**

మట్టిని తరలిస్తున్న టిప్పర్‌కు కరెంట్ తీగలు తగిలి టిప్పర్ దగ్ధమైన సంఘటన చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం... బంగారుగడ్డ గ్రామంనుండి నాంపల్లి వరకు రోడ్డు పనులలో భాగంగా టిప్పర్లు మట్టిని తరలిస్తున్నాయి. ఈ క్రమంలో సోమవారం గ్రామ శివారులో టిప్పర్‌లో తెచ్చిన మట్టిని అన్లోడ్ చేస్తుండగాపైన ఉన్న 11 కె.వి విద్యుత్ వైరును గమనించకుండా టిప్పర్‌ను ముందుకు తీసుకురావడంతో కరెంట్ తీగలు తగిలి మంటలు అంటుకుని టిప్పర్ పూర్తిగా దగ్ధమైంది. కరెంట్‌షాక్‌తో అప్పటికే గాయపడిన డ్రైవర్ కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నప్పటికీ కాళ్లు, కడుపు భాగంలో తీవ్రంగా గాయాలు కావడంతో అత్యవసర చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామ ప్రజలు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు.

# మునుగోడు వార్త

## నేటి నుంచి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**మ ర్రి గూడ, మార్చి 9, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ మర్రిగూడ మండల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో పశువులకు ఈనెల పదవ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. గాలికుంటు వ్యాధి వైరస్ వల్ల వస్తుందని దీనివల్ల పశువులకు తీవ్రమైన జ్వరం నోటిలో గిట్టల మధ్య పుండ్లు ఏర్పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు ఈ వ్యాధి వల్ల పశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని, పశు పోషకులు అందరూ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి పి సురేందర్ తెలిపారు.

## ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి ..

**మర్రిగూడ, మార్చి 9, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలు భాగంగా సోమవారం రామిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ నరసింహ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను గురించి ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచులను వస్తువులను వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని తెలిపారు వాటికి బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నజీరా, ఆశా కార్యకర్త తబిత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శివన్నగూడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**మర్రిగూడ, మార్చి 9, ప్రభాతవార్త :**

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సర్పంచ్ రాపోలు యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్రిగూడ తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఎంపీడీవో జి సి మునయ్య ఎం ఈ ఓ శారద హాజరయ్యారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహిళా టీచర్లు ఆశా వర్కర్ల తోపాటు అంగన్వాడి ఆయా శాఖలలో పనిచేస్తున్న 40 మంది మహిళల ను ఘనంగా సత్కరించి షీల్డ్ లను బహూకరించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అన్ని రంగాలలో పనిచేస్తున్న మహిళల సేవలను కొనియాడారు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా సమర్ధవంతంగా వారి విధులను నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్న మహిళల సహనం ధైర్యం స్ఫూర్తిదాయకమన్నారు అనంతరం అధికారులు సీనియర్ పాత్రికేయులు ప్రజా ప్రతినిధులు నాయకులు మహిళా దినోత్సవ సందర్భంగా మాట్లాడారు గ్రామ ప్రజలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్యాల సబిత రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్యాల రంగారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ముడిగ నరసింహ ఇరగ దిండ్ల సత్తయ్య జగత్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ జంగలి శాంతమ్మ. ప్రభుత్వ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది మహిళా వార్డు సభ్యులు విద్యార్థులు గ్రామ ప్రజలు బహుళ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## శారీరక వ్యాయామంతోనే ఆరోగ్యం



**చిట్యాల, మార్చి 9, ప్రభాతవార్త**

శారీరక వ్యాయామంతోనే ఆరోగ్యంగా జీవించవచ్చునని మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్ అన్నారు. నేటి కాలంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే మార్నింగ్ వాకింగ్ తప్పనిసరి చేయాలని అని అన్నారు. సోమవారం నాడు 99 రోజుల ప్రణాళిక లో భాగంగా పట్టణ కేంద్రంలో గల వనిపాకల రోడ్డులో నిర్వహించిన వన్ కే రన్ ను ఆమె జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బీపీ షుగర్ థైరాయిడ్ వంటి వ్యాధుల నుండి రక్షించుకోవాలంటే మనం ఉదయం లేవగానే మార్నింగ్ వాకింగ్ చేసినట్లయితే పై వాటి నుండి తప్పించుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కౌన్సిలర్లు బొబ్బిలి సందీప రామ్ రెడ్డి, గాలి యాదమ్మ లింగయ్య, దేశపాక లతరాజేష్, కుక్కల మోహన్, కోనేటి ఎల్లయ్య అంగన్వాడీలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ కు ఘన సన్మానం



**చిట్యాల, మార్చ్ 9, ప్రభాతవార్త**

ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య మహిళ సంఘం తరఫున మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీకి నూతనంగా చైర్పర్సన్ గా ఎన్నికైన పందిరి గీత రమేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సంఘం బాధ్యులు బెలిదే నర్మద, ఇమ్మడి కళమ్మ, వనమా హైమా అరుంధతి, పందిరి అరుణ, బుద్ధ విమల, వాస రాధా, వేలుపల్లి సంధ్య, శివకోటి లలిత, పందిరి అనురాధ, నాంపల్లి శారద, వనపర్తి శోభ, చందా నాగలక్ష్మి, ప్రొద్దుటూరు కరుణ, సోమరపు రాధిక, బాదం రజిత, ప్రొద్దుటూరు అనురాధ తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక వైద్యులతో ఉచిత ఆరోగ్య శిబిరం



**నార్కెట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 9**

గ్రామీణ స్థాయి నుండి ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని నార్కెట్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జెరిపోతుల భరత్, ఎన్ సి డి ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ ఎల్ వేణు గోపాల్ రెడ్డి అన్నారు. మిషన్ 99 ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం భాగంగా నార్కెట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ జెరిపోతుల భరత్ ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరానికి నల్గొండ జిల్లా ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (ద్వీ.దీలీబీవీ) మరియు విదిదీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎల్. వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నార్కెట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ పర్యవేక్షణలో శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, చికిత్స అందించారు. ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

## పారిశుద్ధ్య వారోత్సవాలు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 09**

పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని నార్కట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ అన్నారు. సోమవారం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పారిశుద్య వారోత్సవాల సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుద్య కార్యక్రమాలు మరియు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి, పాలక మండలి సభ్యులు, పంచాయతీ సెక్రటరీ ఎం.డి. సుభానుద్దీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి, సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు కలిసి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పారిశుద్ధ్య అవసరాలను వివరిస్తూ ర్యాలీ తీశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ పారిశుద్యంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.

## కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన



**కట్టంగూర్, మార్చి 9, ప్రభాతవార్త,**

కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై టీఎస్ యుటిఎఫ్ ఇచ్చిన పిలుపులో భాగంగా మొదటి దశలో సోమవారం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మరియు ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 29 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని మంజూరు చేస్తూ వారికి కనీస వేతనాన్ని ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు పుట్ట రాములు, కేజీబీవీ ఉద్యోగినులు, సర్వ శిక్ష ఉద్యోగులు పోలగోని రవికుమార్, ఐతగోని సైదులు గౌడ్, వెంకన్న, సంతోషి, లలిత, ప్రమీల, సైదమ్మ పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సిని ప్రకటించాలి

**కట్టంగూర్, మార్చి 9, ప్రభాతవార్త,**

పిఆర్టియు టిఎస్ కట్టంగూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పరడ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఓరుగంటి శ్రీనివాసులు సహకారంతో కట్టంగూర్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్సిళ్లు, పెన్నులు హాల్ టికెట్ కవర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకరి బిక్షంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చే పి ఆర్ సి గడువు ముగిసి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా గాని ఇప్పటివరకు కూడా రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి ని ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన నిత్య అవసరాల ధరలను దృష్టిలో పెట్టుకొని వెంటనే పిఆర్సి ని ప్రకటించి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు మేకల జానారెడ్డి, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, చెరువు అన్నారం ప్రధాన ఉపాధ్యాయులు కందాల రమ, పిఆర్టియు కట్టంగూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, చింతకాయల పుల్లయ్య, మండలంలోని రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు అయిన చింతల వెంకటరెడ్డి, చిన్ని శ్రీనివాస్, తాడిశెట్టి శ్రీనివాసులు, సమ్మెటి తిరుమలేష్ పంతంగి విఠల్ కుమార్, శ్రీనివాసరావు, రాజరత్నం, సముద్రాల నారాయణ, నరేష్ మహాలక్ష్మి, రాధాకృష్ణ, పెండెం శ్రీనివాస్, అంజయ్య, శ్రీనివాస్, చంద్రయ్య, జగదీష్, సైదులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ




**కట్టంగూర్, మార్చి 9, ప్రభాతవార్త,**

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లు, కస్తూర్బా, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులకు సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు స్కేలు అందజేశారు. ఈదులూరు గ్రామానికి చెందిన పున్న రామేశ్వర్ కవిత దంపతులు తాతయ్య లింగయ్య లక్ష్మమ్మ, తల్లిదండ్రులు సత్తయ్య అరుణల జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష పాయలు అందజేశారు. ఆయా పాఠశాలల్లో క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్ ఎంఈఓ అంబటి అంజయ్య తో కలిసి పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డి పల్లి సాగర్, మంగదుడ్ల శ్రీనివాస్ ,గోశిక ఉమాపతి, జిల్లా ఉపేందర్, తవిడబోయిన నరసింహ, బొడ్డుపల్లి వెంకన్న, శ్యామల తుకారం తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలనతో సమస్యల పరిష్కారం



**కట్టంగూర్, మార్చి 9, ప్రభాతవార్త,**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో పర్యటించే ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువల శుభ్రత, తాగునీటి సరఫరా, రహదారి మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారం కూడా అవసరమని, ప్రజాపాలన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె పేర్కొన్నారు. చెత్తాచెదారాన్ని మురుగు కాలులో వేయకుండా కుండీలో వేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, వార్డు సభ్యులు పులకరం శీను, కానుగు శీను, ఏనుగు సైదులు, ముషం లావణ్యఉమేష్ , ఎరుకల శశి, బొమ్మగాని మహేష్, ఐతగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, కాలనీవాసులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎన్జీ కళాశాల విద్యార్థులు

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 09, ప్రభాత వార్త:**



రీజినల్ సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ స్టడీస్ ఉస్మానియా యూనివర్సిటీలో రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్మెంట్) డిపార్ట్ మెంట్ ఆఫ్ తెలంగాణ గవర్నమెంట్ సహకారంతో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న యువ ఆపద మిత్ర వాలంటీర్స్ కు శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వచ్మేతుల మీదుగా ఎన్జీ కళాశాల విద్యార్థులుప్రశంసా పత్రములను స్వీకరించారు. రీజినల్ సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ స్టడీస్ ఉస్మానియా యూనివర్సిటీలో రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్మెంట్) డిపార్ట్ మెంట్ ఆఫ్ తెలంగాణ గవర్నమెంట్ సమన్వయంతో యువ ఆపద మిత్ర వాలంటీర్స్ కు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి గుండె పోటుకు గురైనప్పుడు బాధితులను సిపిర్ చేసి ఏ విధంగా కాపాడాలి వరదలు వచ్చినప్పుడు ప్రజలను ఏ విధంగా రక్షి ంచాలో, భూకంపాలు, సునామీలు వచ్చినపుడు బాధితులకు వైద్య సహాయం మరియు వారిని ఏవిధంగా సురక్షి త ప్రాంతాలకు చేర్చాలి అనే అంశాల పైన వారం రోజులపాటు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వాలంటీర్స్ కు గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న యువ ఆపద మిత్ర వాలంటీర్స్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాలు ఉపేందర్, మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, ఎం. వెంకటరెడ్డి, బొజ్జ అనిల్ కుమార్, డాక్టర్ అదే మల్లేశం, కంభంపల్లి శివరాణి, ఎం. సావిత్రి తదితరులు అభినందించారు.

## యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి**

**బాలికల ఐటీసీలో 6 స్వల్పకాలిక కొత్త కోర్సులు ప్రారంభం**

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 09, ప్రభాత వార్త:**



నల్లగొండ యువత సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారుతెలంగాణ 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన !! ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్గొండలోని బాలికల ఐటిఐ/ఐటిసిలో నూతనంగా ఏర్పాటు చేసిన 6 స్వల్పకాలిక కోర్సులను ఆమె ప్రారంభించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద యువతలో నైపుణ్య అభివృద్ధిని పెంపొందించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష ్యంగా 6 స్వల్పకాలిక కోర్సులను ప్రారంభించడం అభినందనీయమన్నారుమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం కోసం రూ. 17 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కేంద్రాలను ప్రారంభించారని చెప్పారుఈరోజుల్లో పోటీ ప్రపంచంలో విద్యతో పాటు నైపుణ్యాలు కూడా చాలా ముఖ్యమైనవని, ఇలాంటి స్వల్పకాలిక కోర్సులు విద్య మరియు ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో సహాయపడతాయని అన్నారుఈ కోర్సుల ద్వారా యువతకు సాంకేతిక పరిజ్ఞానం, ప్రాక్టికల్ నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతాయినీ, తద్వారా వారు ఉపాధి అవకాశాలను పొందగలుగుతారని అన్నారు. స్వయం ఉపాధిని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ స్వల్పకాలిక కోర్సుల ద్వారా 36,000 మంది శిక్షణార్థులకు శిక్షణ ఇవ్వడం లక్ష ్యంగా ప్రభుత్వం నిర్ణయించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారుమనూతనంగా ప్రారంభిస్తున్న సిఎన్సీ ఆపరేషన్, రోబోటిక్స్ ప్రోగ్రామింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, క్యాడ్ ప్రొడక్ట్ డిజైన్, సిఎన్సీ మిల్లింగ్ మరియు ప్రాసెస్ ఆటోమేషన్ వంటి కోర్సులు ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని తెలిపారు. కేవలం రెండు వారాల కాలం అయినప్పటికీ, ఈ శిక్షణ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై మంచి అవగాహన పొందే అవకాశం ఉంటుందని అన్నారు. నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నైపుణ్యం కలిగిన యువత అభివృద్ధి చెందడం వల్ల నల్గొండ జిల్లా పరిశ్రమల అభివృద్ధికి మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా మద్దతు లభిస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని అందుకున్న శిక్షణార్థులు క్రమశిక్షణతో, అంకితభావంతో శిక్షణను నేర్చుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. నల్గొండ బాలికల, బాలుర ఐటిఐలలో మంచినీటి సమస్యను పరిష్కరించడంతో పాటు సిసి రోడ్లను ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారుఈ సందర్భంగా నూతన కోర్సులకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇబ్రహీం, జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, బాలికల ఐటిఐ ప్రిన్సిపల్ జంజీరాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

**త్రాగునీరు,పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత.ప్రజలకు అవినీతి లేని పాలన అందించడమే మన లక్ష ్యం : ఎమ్మెల్యే బాలు నాయక్.**



**దేవరకొండ,మార్చి 09,ప్రభాత వార్త :**

దేవరకొండ మున్సిపాలిటీ మొదటి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ పూర్ణ చందర్, దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీలకు అతీతంగా దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. దేవరకొండను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్న లక్ష ్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అండర్ డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పేదలు, మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పట్టణఅభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా, జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, వాటి పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, మేము ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే మరిన్ని నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జువేరియా తబస్సుం, మున్సిపల్ ఏ.ఈ. రాజు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## దేవరకొండలో 10వేల మెట్రిక్ టన్నుల వ్యవసాయ గోదాం నిర్మాణంకు శంకుస్థాపన

దేవరకొండ, మార్చి 09,ప్రభాత వార్త



: దేవరకొండ పట్టణంలోని 11వ వార్డు శేరిపల్లి రోడ్డులో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ నిధుల నుండి మంజూరైన 10కోట్ల రూపాయలతో పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల నూతన వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వర్ రావు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు మౌలిక వసతులు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యతని, అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సదుపాయం కల్పించడంలో ఈ గోదాం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం లభిస్తుందని, గోదాం నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలో నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, పట్టణ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాటికొల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

సర్పంచ్ విజయ్ ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమం (క్లీన్ డ్రైవ్) నిర్వహణ:

**దేవరకొండ, మార్చి 09,ప్రభాత వార్త :**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సోమవారం రోజు తాటికొల్ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం, తడి పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని వీధి వీధిలో తిరుగుతూ చిన్నపిల్లలకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానికర ప్రభావాల గురించి వివరించి అవగాహన కల్పించారు చాక్లెట్లు, కుర్కురేల వంటి వస్తువులు కొనుగోలు చేసి వాడిన తర్వాత ప్లాస్టిక్ కవర్లను రోడ్లపై వేయకుండా చెత్త బుట్టలో మాత్రమే వేయాలని సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి చెత్త బండిలోనే చెత్తను వేయాలని, పరిసర ప్రాంతాలలో, మురికి కాలువలలో వేయకూడదని విజ్ఞప్తి చేశారు, అలాగే గ్రామంలో శుభ్రత కార్యక్రమం (క్లీన్ డ్రైవ్) నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పరిశుభ్రత వల్లనే అందరూ ఆరోగ్యాంగా ఉంటారని, ఎలాంటి అనారోగ్యానికి గురికారని గ్రామస్తులకు వివరించడం జరిగింది. అనంతరం వార్డు మెంబర్లతో కలిసి చైతన్య స్కూల్ ( ప్రైవేట్ పాఠశాల ) ఆవరణం మొత్తం శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, పారిశుద్ధ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేజీబీవీ తనిఖీలో లోపాలపై ఎమ్మెల్యే ఆగ్రహం

**అడ్డగూడూరు, మార్చి09 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణలో పలు లోపాలు కనిపించడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. పాఠశాలలో మొత్తం 26 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, ప్రేయర్ సమయానికి తాను చేరుకున్నప్పుడు కేవలం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే హాజరై ఉండటం గమనించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ అందుబాటులో లేకపోవడంతో దొంగ సంతకాలపై అనుమానం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను విద్యార్థుల వద్ద ఉంచడం సరైంది కాదని సూచించారు. ఈ నెల 14 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నప్పటికీ విద్యార్థులపై సరైన పర్యవేక్షణ కనిపించకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తన తనిఖీ సమయంలో ఒక క్లాస్ టీచర్ కూడా తరగతి గదిలో కనిపించలేదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై నిరక్ష ్యంగా వ్యవహరించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై కూడా



ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం సన్నబియ్యం సహా ఇతర ఖర్చుల కోసం నిధులు అందిస్తున్నప్పటికీ నిర్వహణలో నిరక్ష ్యం చోటుచేసుకుంటోందని అన్నారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులను మందలించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మందుల సామేలు స్పష్టం చేశారు.

## గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ హైవేపై సిపిఎం నిరసన

**మోత్కూర్ రూరల్ మార్చి 9 ప్రభాతవార్త:**
సరిపడ చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయని, కొరతలేదని చెప్తూనే, గ్యాస్ ధరలు పెంచి పేదప్రజలపై బారాలు వేయడం సరికాదని పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహారించు కోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం గ్యాస్ ధరల పెంపును నిరశిస్తూ మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో వలిగొండ తొర్రూర్ రోడ్డుపై గ్యాస్ సిలిండర్ లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూగృహ అవసరాల వాణిజ్య సిలిండర్లపై రెండింతల ధరల పెంపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఉజ్వల పథకం లబ్ధిదారులను కూడ వదలి పెట్టకుండా గృహ అవసరాల గ్యాస్ వినియోగదారులపై రూ 60 ల పెంపు క్రూరమైనదని విమర్శించ్చారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై రూ 114, 50 పైసలు పెంపుకూడ వినియోగదారులైన ప్రజలపై భారం పడుతుందని పేర్కొన్నారు.



పచ్చిమాషియా వివాదం ఈ గ్యాస్ పెంపునకు కారణమని మోడీ ప్రభుత్వం సమర్ధించుకోవడం దివాళాకోరుతనానికి నిదర్శనమని, ఇది ట్రంప్ ప్రభుత్వ యుద్ధోన్మాద విధానాలకు మోడీ తలొగ్గి దేశ ప్రయోజనాలను విస్మరిస్తూ అమెరికా ప్రపంచ అధిపత్య విధానాలకు మోడీ ప్రభుత్వం సంసిద్ధత తెలుపుతుందని విమర్శించ్చారు. ఈ ధరల పెంపును తక్షణమే ఉపశమహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, దడిపల్లి నవనీత, మాదవి, కొంపల్లి రాజేశ్వరి, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకిర్యాలలో నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

**బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త:**



మండలంలోని వెంకిర్యాల గ్రామం నుండి యాదగిరిగుట్ట వరకు నూతన బస్సు సర్వీస్ సేవలను సోమవారం సర్పంచ్ చింతల నాగలక్షి ్మ లక్షీ ్మనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిల్కపల్లి లక్షీ ్మనారాయణ, వార్డు సభ్యులు చిన్న రామొల్ల లక్షీ ్మ ఐలయ్య, పోట్నగరి అజయ్, చిలుకు రాజు సంతోషి జంగయ్య, మెరుగు రజిత శివకుమార్, నీలకంఠం మోనిక శ్రీశైలం, ఎర్రోళ్ల ఉపేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, చాడ విజయ్, మాజీ
ఎంపిటిసి నకిర్త అశోక్, యాకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ గౌడ్ కు ఆత్మీయుల సన్మానం

**మోత్కూర్ రూరల్ మార్చి 9 ప్రభాతవార్త**



మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 9 వ వార్డు కౌన్సిలర్ బి స ం శ్రీకాంత్ గౌడ్ ను స్థానిక వార్డు కార్యాలయంలో సోమవారం తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనను అభినదిస్తూ బీసు .శ్రీకాంత్ గౌడ్ గెలుపుకై సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డితుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఫైళ్ల సోమిరెడ్డి అభి గౌడ్ చారవాని ద్వారా ధన్యవాదాలు తెలిపారు ఆయన వెంట జనాగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

## సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించిన సి ఎఫ్ ఏ శాస్త్రవేత్త రవీందర్



**ఆత్మకూరు ఎం మార్చి 9 ప్రభాతవార్త.**
ఆత్మకూరు ఎం మండలంలో రైతు వేదికలో ఆత్మ పథకం శిక్షణ కార్యక్రమం లో వ్యవసాయం పై సేంద్రియ వ్యవసాయం పైన రైతులకు సి ఎఫ్ ఏ శాస్త్రవేత్త బి రవీందర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు సోమవారం నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవమృతం తయారు చేసిన విధానం గురించి రైతులకు ఉపయోగాలు వివరించారు ఘనజీవ మృతం పంచగవ్య తయారీ వినియోగం గురించి తెలిపారు వచ్చే వేసవి కాలం నుండి పచ్చి రొట్ట సాగు చేయాలని ఆయన అన్నారు పశువుల పేడ తప్పనిసరి వాడాలని అన్నారు వీలైన వరకు రసాయన ఎరువులు తగ్గించడం రైతులు ఇప్పుడే వాడే గుళికై యూరియా బదులు నానో యూరియా వాడాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎంఈఓ శ్రీనివాస్ ఏ ఈ ఓ వేణు మానిష పల్లెల రైతులు పాల్గొన్నారు

భువనగిరి వార్త

## ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణా

**వలిగొండ మార్చి 9 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో మండలంలోని వార్డ్ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన తొలి బ్యాచ్ శిక్షణా కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం ఈనెల 9 నుండి 13 వరకు 5రోజుల పాటు ఉంటుంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి జగన్నాథరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలందర్ రెడ్డి, మండల పంచాయత్ అధికారి శ్రీమతి వై. ప్రేమలత, సీనియర్ అసిస్టెంట్ కె. రాధాకుమార్, జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. సమియుద్దీన్, శిక్షణ అధికారులు వి. సైదిరెడ్డి, మహమ్మద్ అబ్దుల్ ఖదీర్, షేక్ హుస్సేన్, వి. నరేందర్ లు పాల్గొని వార్డు సభ్యులకు గ్రామాభివృద్ధి లపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వార్డ్ సభ్యులకు గ్రామ అభివృద్ధి, పంచాయతీ పరిపాలన, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు

## భక్తిశ్రద్ధల మధ్య అగ్నిగుండాలు మహోత్సవం

**.మోత్కూర్, మార్చి09 ప్రభాతవార్త;**



మోత్కూర్ పట్టణంలోని శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో అగ్నిగుండాలు మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఆదివారం రాత్రి 10 గంటలకు స్వామివారి శేషవాహనం ఊరేగింపుగా బయలుదేరి పట్టణ పురవీధుల గుండా భక్తులకు దర్శనమిచ్చింది. స్వామివారి ఊరేగింపును దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పురవీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో భక్తులు పూలు చల్లి, హారతులు సమర్పించారు. సోమవారం తెల్లవారుజామున సుమారు ఉదయం 6 గంటలకు శేషవాహనంపై ఆలయానికి చేరుకున్న స్వామివారికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు. స్వామివారితో పాటు సేవకులు, భక్తులు అగ్నిగుండాలను తొక్కుకుంటూ ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ప్రవేశానికి ముందు నిర్వహించిన గెలుపు కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. స్వామివారి అగ్నిగుండాల తొక్కింపు ఘట్టం భక్తులను ఉత్కంఠకు గురిచేసింది. ఈ పవిత్ర మహోత్సవాన్ని వీక్షి ంచేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఆలయ కమిటీ అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ, మహోత్సవాన్ని విజయవంతం చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షి ంచారు. .

# ఘనంగా ఉర్దూ ఉపాధ్యాయుల సన్మానం

**.మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణం లోని ఇస్లాంపురం ఉర్దూ మీడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వడ్డే రాజు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం మన కర్తవమన్నారు నేడు మహిళలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని, మహిళలు ముందు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను, సిబ్బందిని ప్రధానోపాధ్యాయుడు వడ్డే రాజు ఆధ్వర్యంలో శాలువాలతో



ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఏ డబ్ల్యూ ఎస్ రాబియా, అయూబ్ ఖాన్ , సయ్యద్ బాబా, ఖాజా, సోమేశ్వరరావు, పీఈటీ అష్రఫ్ అహ్మద్, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పది

**బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త**



:సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, వారు దేశానికి, సమాజానికి అందిస్తున్న సేవలు అపారమని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అభివృద్ధిలో అహర్నిశలు శ్రమిస్తున్న మహిళా సిబ్బందిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్షి ్మ రవీందర్, కాసుల వరలక్షి ్మ మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, పాశం కవిత మైపాల్, దేవరుప్పుల పృథ్వి, యమునా, మంగ అశోక్, కట్ట వినోద్, సోమ శివ, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండి. జాకీర్ తదితరులు పాల్గొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలో టైగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన మహిళలకు ఘనంగా సన్మానం చేశారు. గ్రామపంచాయతీ మహిళా సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న ఆశా వర్కర్లు, నర్సులు, ఆయమ్మలు, అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామంలో ఏవోఎల్ లుగా పనిచేస్తున్న మహిళలు, ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఆయమ్మలు, మహిళా కార్మికులకు టైగర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ పట్టుచీరలు, వాటర్ బాటిల్ అందజేసి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్షి ్మ శ్రీనివాస్, ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ పంజాల సదానంద్ గౌడ్, సామ మల్లారెడ్డి, కారంగుల రాకేష్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు

**బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండల పరిధిలోని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాల నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలు ముఖ్యంగా మెరుగైన



ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం లక్ష ్యంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయా వైద్య ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి ఎం. మోనిక రెడ్డి, డాక్టర్ ఎన్. పావని, వైద్యులు తేజస్విని, అశ్రీత, రేవంత్, శ్రీజ, రాసి, యశోద తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ కడెం పాండురంగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వీణ, వైద్యాధికారి శ్రావణ్ కుమార్, డాక్టర్ మనిషా, డాక్టర్ దువా, డాక్టర్ భార్గవి, డాక్టర్ బాలాజీ, సుమంగళి, నబిలా వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామీ వారికి వెండి కండ్లు వెండి మీసాల బహుకరణ



**మాడుగులపల్లి, మార్చి 09ప్రభాతవార్త**

కోరిన కోర్కెలు తీర్చే స్వామీ యర్ర బెల్లి గ్రామంలో కొలువైన,లింగమంతుల స్వామీకి, సర్నాల వెంకన్న, గంగమ్మ దంపతులు,స్వామి మీద ఉన్న భక్తి తో, సోమవారం నాడు జాతర సందర్బంగా ఆలయ పూజారి చేతుల మీదుగా,స్వామి కి వెండి కండ్లు,వెండి మీసాలను బహుకరించినట్లు తెలిపారు.కార్యక్రమం లో వారి వెంట కన్నెకల్ సర్పంచ్ సర్నాలా నాగరాజు యాదవ్ తదితరులున్నారు.

# పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం



**మాడుగులపల్లి, మార్చి 09ప్రభాత వార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్రణాళికలో భాగంగా,మార్చి 06 నుంచి జూన్ 12 వరకు దాదాపు 99 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా,సోమవారం నాడు మండలంలోని, గంద్రవాని గూడెం, మాడుగులపల్లి గ్రామాలలో, పచ్చదనం, పరిశుభ్రత, ఫైళ్ల వెరిఫికేషన్ వంటి అంశాలపై కింది సిబ్బందిని వివారాలడిగి తెలుసుకునీ, ప్లాస్టిక్ వ్యర్థలా నిషేధం, పచ్చదనం, పరిశుభ్రత వంటి పలు అంశాలపై అధికారులతో కలసి అవగాహన కల్పించిన మాడుగులపల్లి, గంద్రవాని గూడెం సర్పంచులు ఆరూరి నరేష్, బొబ్బిలి కావ్య శ్రీనివాస్, వారి వెంట పంచాయతీ కార్యదర్శులు ఖాసీం, బొల్లె పల్లి సురేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

# నాటకాలను ఆదరించాలి

**మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త**

సాంఘిక సంస్కృతిక నాటకాలను ప్రజలు ఆదరించాలని మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు అన్నారు. సోమవారంనవజ్యోతి కళా మండలి ఆధ్వ ర్యంలో మిర్యాలగూడ కళా భారతి లో ప్రదర్శించిన కల్యాణ మందోదరి పద్యనాటక ప్రదర్శనను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. సమాజాన్ని తట్టి లేపే శక్తి నాటకాలకు ఉందని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రామావతారం, పులి కృష్ణమూర్తి శర్మ, ఆంజనేయ శర్మ, రోశయ్య చౌదరి, శ్రీనివాస్ నాయుడు, పుల్లాభట్ల లక్షీ ్మనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.







# పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం

**మాడుగులపల్లి, మార్చి 09ప్రభాతవార్త**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్రణాళికలో భాగంగా,మార్చి 06 నుంచి జూన్ 12 వరకు దాదాపు 99 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా,సోమవారం నాడు మండలంలోని, గంద్రవాని గూడెం, మాడుగులపల్లి గ్రామాలలో, పచ్చదనం, పరిశుభ్రత, ఫైళ్ల వెరిఫికేషన్ వంటి అంశాలపై కింది సిబ్బందిని వివారాలడిగి తెలుసుకునీ, ప్లాస్టిక్ వ్యర్థలా నిషేధం, పచ్చదనం, పరిశుభ్రత వంటి పలు అంశాలపై అధికారులతో కలసి అవగాహన కల్పించిన మాడుగులపల్లి, గంద్రవాని గూడెం సర్పంచులు ఆరూరి నరేష్, బొబ్బిలి కావ్య శ్రీనివాస్, వారి వెంట పంచాయతీ కార్యదర్శులు ఖాసీం, బొల్లె పల్లి సురేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

# రీజియన్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యస్.సి యస్.టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజియన్ మహాసభ జయప్రదం చేయాలని రీజియన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి వెంకటరత్నం, కార్యదర్శి కడియం రమేష్ లు పిలుపునిచ్చారు. మహాసభ విజయవంతం కోరుతూ సోమవారం డిపో ఎదుట పోస్టర్లు విడుదల చేసి మాట్లాడారు. తిప్పర్తి మండలం మామిడాల కడియం రమేష్ వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న జనరల్ బాడీ సమావేశములో ఉద్యోగుల సమస్యలపై చర్చించి సభత్వ నమోదు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మిర్యా లగూడ డిపో అధ్యక్ష కార్యదర్శులు బాల , భాగ్యరాజు,యల్లేష్, పాతకోటి రమేష్,మాతంగి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీ కాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**మిర్యాలగూడ, మార్చి 9. ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం తరఫున పశుగణాభివృద్ధి !! పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి ఏప్రిల్ 9 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టే ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యులు డాక్టర్ నాయిని దుర్గారమా దేవి, ఙా.జ్ఞానేశ్వర్ ప్రసాద్ లు తెలిపారు. సోమవారం వారి స్థానికంగా మాట్లాడుతూ పశువులు, జీవాలలో వచ్చే వ్యాధుల నివారణ కొరకు ముందస్తుగా చేపట్టే ఈ టీకా కరణ కార్యక్రమాన్ని నెల రోజులు రెండు బృందాలుగా ఆయా గ్రామాలలోని పశువులకు సంబంధించిన సమగ్ర సమాచారం, రైతుల వివరాలు, పశువులకు ట్యాగింగ్, ఆధార్ వివరాలు ప్రత్యేకంగా రూపొందించిన భారత్ పశుదా న్ యాప్ లో నమోదు చేసి టీకాలు వేస్తారన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో చేపట్టే ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## శ్రీస్వయంభూ శివలింగమునకు ఏకాదశ రుద్రాభి షేకములు

**మేళ్ళచెర్వు మార్చి 09 ప్రభాతవార్త :**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్భముగా శ్రీస్వయంభూశివలింగమునకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిల్వఅర్చనలు, పంచామృత అభిషేకములు, మహాలింగార్చన, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## కందిబండ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**మేళ్ళచెర్వు మార్చి 09 ప్రభాతవార్త:**

మండలములోని కందిబండ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం నేషనల్ సైన్స్ డే కార్యక్రమాలలో భాగంగా సైన్స్ ఎగ్జిబిషన్



20 చిత్రాల సైన్స్ రంగోలి ప్రదర్శన కార్యక్రమాలను మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ కందిబండ విద్యార్థులు సైన్స్ పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. విద్యార్థులకు బహుమతులను అంద చేసారు. 40రకాల సైన్స్ ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు అనిల్కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు షేక్ జాఫర్, ఉపాధ్యాయులు అడవిరాముడు, రోషిరెడ్డి, ఉపేంధర్రావు, బాలరాజు, క్రిష్ణకుమారితో పాటు స్థానిక పరిసర గ్రామాల పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవములు ప్రారంభం

**మేళ్ళచెరువు మార్చి 09 ప్రభాతవార్త:**

స్థానిక మైహోంఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయములో సోమవారం శ్రీవిష్వక్సే నారాధనతో 28వ ఏకోత్తర, సహస్ర, కలాశిభిషేక ప్రయుక్త కళ్యాణబ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా ఆరంభమ య్యాయి. గోపూజ నవకలశ, స్నపనము, శ్రీవిష్వక్సే నారాధన, పుణ్యాహవచనము, రక్షాబంధనము, మృత్సంగ్రహణము, అంకురారోపణము, ధ్వజాధివాసము, పంచామృతాభిషేకములు, సహస్రనామ కుంకుమార్చనలు, శ్రీవిష్ణు సహ స్రనామపారాయణములు, మంగళహారతులు, నిత్యపూర్ణాహుతి, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, పల్లకీసేవలు, విశేషార్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు, శ్రీకుమారి, మునగాల రామ మోహనరావు, అరుణ, నందనముడి శ్రీనివాసరావు, అనురాధ, శ్రీరామ్ ముడుంబై వెంకటక్రిష్ణమాచార్యులు, రంగనాధాచార్యులు, మధుసూదనాచార్యులు, రంగారాజ బట్టర్స్వామి, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతో పాటు శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్స్వామివారి శిష్యబృంధం పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

**హుజూర్ నగర్ రూరల్, మార్చి 09,ప్రభాతవార్త**

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని టిపిసిసి రాష్ట్ర నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ లు



అన్నారు.సోమవారం గోపాలపురం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన చైర్మన్, ధర్మకర్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించారు.ఆలయ చైర్మన్ గా వెలిశెట్టి ఆంజనేయులు, ధర్మకర్తలుగా నిడిగొండ అశోక్, చీకూరి శ్రీనివాస్, బండ్ల వెంకట్రాములు, మాసంపల్లి నాగరాజు, రెడపంగు రజితలు ప్రమాణస్వీకారం చేశారు. ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీకూరి అంజయ్య,మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య, మాజీ సర్పంచ్ చీకురి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ వీరబాబు, చీకురి రామయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరావు, చీకురి లింగయ్య ,నిడిగోండ భూషయ్య, కాసాని వెంకటేశ్వర్లు, నర్సింహారావు, సిద్దేల పుల్లయ్య, నాగబిక్షం, అనిల్, నర్సింహారావు, హనుమంతరావు, వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మోలిక వసతుల కల్పనకు కృషి మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి

**నేరేడుచర్ల, మార్చి 9 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారించి మోలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి అన్నారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తరువాత తొలిసారి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని వన మహోత్సవంకు వాటర్ సప్లై కోసం రూ. 3లక్షలు, నీటి ఎద్దడి తలెత్తకుండా వాటర్ సప్లై కోసం మెటీరీయల్ కొనుగోలు కొరకు రూ. 3లక్షలు, ప్రజలకు నీట ఎద్దడి తలెత్తకుండా వాటర్ సప్లై రిపేర్ల చేయడానికి, రోజువారీ లేబర్ను తీసుకొనుటకు రూ. 3లక్షలు, వీధి దీపాలు రిపేర్లు, డ్రైవులు, క్లాంపులు కొనుగోలు కోసం రూ. 3లక్షలు ఖర్చు అవుతున్నందుని తెలపగా సభలో అమోదించారు. అంతకముందు మూడవ వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ మా వార్డులో డ్రైనేజీలు సరిగా లేవని, విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని కోరారు. హుజూర్నగర్ ప్రధాన రహదారి నుంచి హిందు స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికి ఏవరైన మరణించిన సమమంలో వైకుంత రధంను ఎందుకుని ఆ రోడ్డు మీద నుంచి వెళ్లనివ్వడం లేదో తెలపాలని డిమాండ్ చేశారు. దీంతో స్పంధించిన చైర్మన్ పుర ప్రముఖులతో సమావేశం నిర్వహించి ఒక నిర్ణయం తీసుకుందామని తెలిపారు. మరి కొంత మంది కౌన్సిలర్లు మాట్లాడుతూ చాలా రోడ్లలో డ్రైనేజీలు, సీసీరోడ్లు లేవని, విద్యుత్ దీపాలు వెలగడం లేదని, కనీసం డ్రైనేజీ తీయడానికి పారిశుధ్య సిబ్బంది కూడా రావడం లేదని తెలిపారు. దీంతీ కమీషనర్ నాగరాజు మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది తక్కువగా ఉన్నందున సమస్య ఏర్పడుతుందని, కొంత మంది పారిశుధ్య సిబ్బందిని నియమించి సమస్యల పరిష్కారిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు రవిందర్, యారవ లక్షి ్మ, కొణతం మంజుల, నన్నెపంగ శ్రీను, తాళ్ళ లావణ్య, ఇంజమూరి శ్రీకాంత్, ఇంజమూరి వెంకటమ్మ, షేక్. షాహీన్ హుస్సేన్, కలీం మహ్మద్, బొలిశెట్టి లక్ష్మయ్య, ఆరూరి విజయలక్షి ్మ పాల్గొన్నారు.






## బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఘన సన్మానం..

**నేరేడుచర్ల, మార్చి 9 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలపొందిన కౌన్సిలర్లను సోమవారం బీఆర్ఎస్ సోషల్ మీడియా బృందం ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి, ఇంజమూరి వెంకటమ్మ, గూగులోతు రవీందర్ నాయక్, షేక్. షహీన, బీఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన జనసేన పార్టీ కౌన్సిలర్ ఆరూరి విజయలక్షి ్మలను శాలవాలతో సత్కరించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలపైన తమ గొంతును వినిపించాలని కోరారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకులు ఇంజమూరి రాజేష్, చిట్యాల శ్రీను, మాజీ సర్పంచ్ నన్నెంపగ వెంకటలక్షి ్మ, నాయకులు జిలకర రమాస్వామి, మిడతపల్లి శ్రీను, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు లావుద్యశ్రీను నాయక్ ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగ శేఖర్, మండల సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**నేరేడుచర్ల, మార్చి 9 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర




ప్రభుత్వం సరఫరా చేసిన పరీక్షా సామాగ్రిని సోమవారం ఎంఈవో బాలు నాయక్ స్థానిక ఎంఆర్సీ భవన్ లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చిన 305 కిట్లు వచ్చాయని వాటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, శ్రీనివాస్, పరుశరాములు, రవీందర్ రెడ్డి, రామానుజం, గురుకుల పాఠశాల సిబ్బంది, ఎంఆర్సీ, సీఆర్పీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 9, ప్రభాతవార్త :**

పురపాలక సంఘ ఆధ్వర్యంలో సోమవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మున్సిపల్ పరిధిలోని 13,15, 16 వార్డులలో నిర్వహించారు. జరిగినది. ఈ కార్యక్రమం లో భాగంగా వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు మెరుగు పరిచి ఎలక్ట్రానిక్ వేస్టేజీని సేకరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ లు చిన్న పంగు సావిత్రి గ



ఎన్.సుజాత, సిహెచ్ భద్రమ్మ ఏఈ వినోద్, శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్ కార్యాలయ విభాగాధిపతులు,మెప్మా, ఇతర సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## ముస్లిం సోదరుల కోసం ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు



**ఆలేరు ,మార్చి 9, ప్రభాతవార్త :**

ముస్లిం సోదరుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనదని, ఈ సమయంలో ఉపవాసాలు పాటిస్తూ ప్రార్థనలు చేసి అల్లాహ్ కృప కోసం ప్రార్థిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సౌభ్రాతృత్వంతో జీవించడం గర్వకారణమని పేర్కొన్నారు.ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అల్లాహ్ ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి,టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనఃగాం ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ఎండీ సలీం, కౌన్సిలర్ లు వానరసి మరియమ్మ, జూకంటి సంపత్, జెట్టా నీరజ,ఫస్తాం ఆంజనేయులు,మల్లెల సరిత, తాళ్లపల్లి మహేష్, చింతకింది మురళి, ముదిగొండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## చౌక్లా తండా గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించాలి



**తుర్కపల్లి, మార్చి 9 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం చౌక్లా తండ గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ భూక్య రాజారాం నాయక్ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇండ్ల నష్టపరిహారాన్ని త్వరగా ఇప్పించాలని, పునరావాస నూతన గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి త్వరగా అభివృద్ధి చేయాలని, పట్టా భూముల నష్టపరిహారాన్ని త్వరగా చెల్లించాలని ఇప్పటివరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు, బతుకుదెరువు కోసం వలస వచ్చిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందించి త్వరలోనే మీ గ్రామంలో పర్యటించి సాధ్యమనేంత తొందరగా మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య శీను లాలోజి, భూక్య వెంకటేష్ , భూక్య మధు, భూక్య రామకోటి, భూక్య మోతీరాం భూక్య బాలు, భూక్యరాజు, భూక్య బిచ్చు, గ్రామస్తులు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు

## బేగంపేటలో 99 రోజుల కార్యాచరణ పనులు

**రాజపేట,మార్చి 9 :ప్రభాతవార్త**

బేగంపేట గ్రామంలో 99 రోజుల కార్యాచరణ గ్రామ అభివృద్ధి ప్రణాళికపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల అనుష సుమన్, ఉప సర్పంచ్ బద్దం మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దేవమని, వార్డు సభ్యులు ఒగ్గు కరుణాకర్, జెల్ల భాస్కర్, దేవి సుధాకర్, చిగుర్ల స్వాతి, తులసి ఇందు, నాగారం రామచంద్రం, నీల కనకమ్మ, పేట క్రాంతి, కాసుల శివరాణి, తోట సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

## తేర్యాల గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేసా

**మోటకొండూర్, మార్చి 09, ప్రభాతవార్త:**



మండలంలోని తేర్యాల గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.ఆయన ఆదివారం రాత్రి మండలంలోని తేర్యాల గ్రామంలో బస్టాండ్ ఆవరణంలో మాజీ ఎం పి బూర నర్సయ్యగౌడ్,సర్పంచ్ మంత్రి లత స్వామి లతో కలిసి చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంను ఆంగ్లేయులు, మొగళులు పరిపాలిస్తున్న సమయంలో పరమత సామరస్యాన్ని కాపాడిన గొప్ప మహారాజు చత్రపతి శివాజి అని కొనియాడారు.వారం రోజులలో రైతులకు కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని తెలిపారు.ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి20 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు, సి సి రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తేర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి సికిందర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది భూరెడ్డి మదుసూదన్ రెడ్డి,జనగాం మున్సిపల్ కార్పోరేటర్ మంత్రి సుమలత శ్రీశైలం,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, ఒ బి సి సెల్ మండల అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గోదారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు



**రాజాపేట మార్చి 9 ప్రభాతవా**

రాజాపేట లోని గోదారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని అనురాగ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్. వి . రవీందర్ రెడ్డి ,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉదయభాను ఆధ్వర్యంలో సుమారు 45 మంది విద్యార్థులు సోమవారం సందర్శించారు.రైతు ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయ విధానాలను తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో వాడే జీవామృతం , కషాయాలు, తయారీ విధానాన్ని మొక్కలకు చీడపీడలు తెగుళ్ల నివారణకి వాడేటువంటి కషాయాల తయారీ విధానాన్ని సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని ప్రకృతి వ్యవసాయం యొక్క లాభాలను స్వయంగా రైతు ద్వారా తెలుసుకొని వివరాలు సేకరించుకున్నారు. రైతు ద్వారా చేసేటువంటి పంటల్లో ఉండేటువంటి పోషక విలువలను లాభాలను విద్యార్థులకు రైతు తెలియజేశారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా ప్రకృతికి జరిగేటువంటి మానవాళికి జరిగే ఎటువంటి లాభాలను రైతు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ , దాచేపల్లి శ్రీనివాస్, రాంగళ్ల బాబు తదితర రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**ఆలేరు, మార్చి 9, ప్రభాతవార్త :**

ఆలేరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ప్రభుత్వ అధికారుల పాత్రలను పోషిస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలిగా జయశ్రీ, విద్యాశాఖ మంత్రిగా ఆకృతి, పంచాయతీ శాఖా మంత్రిగా వినోదిని, ప్రభుత్వ విప్ గా భరత్, ఎంపీగా శ్రీరాం, విద్యా కమిషనర్గా శ్రీవాణి, కలెక్టర్గా నందిని, అదనపు కలెక్టర్గా సమ్రీన్, జెడ్పీ చైర్మన్గా గాయత్రి, ఆర్జేడీగా మనోజ్, డీఈఓగా అమృత తదితరులు వివిధ అధికార పాత్రలను పోషించారు. ఉపాధ్యాయులుగా చరణ్, లాస్య, హరిప్రియ, వెంకటేష్, నవ్య, వరుణ్, రేచల్, ఉమేష్, సంజయ్, అర్చన, మేఘన, భవాని, హారిక, శ్రీశాంత్, కిరణ్ కుమార్, కన్నా, దీపిక, అక్షర తదితర విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## రేషన్ షాప్ మంజూరు చేయండి

**రాజాపేట, మార్చి 9 : ప్రభాతవా**

రాజాపేట మండలంలోని కొత్తజాల గ్రామానికి రేషన్ షాప్ మంజూరు చేయాలని కోరుతూ సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్ రావును ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్ సింగ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్పాల మహిపాల్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా పౌరసరఫరాల జిల్లా అధికారి రోజా రాణి కి సైతం వినతి పత్రం అందజేశారు. గ్రామంలో రేషన్ షాప్ మంజూరు కోసం అధికారులు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**రాజాపేట, మార్చి 9 ప్రభాతవార్త**

మండలంలోని కొండ్రెడ్డి చెరువు ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తరగతిగదిలో పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పరి నరేష్, పాఠశాల చైర్మన్ వినోద, ప్రధానోపాధ్యాయులు, మహేందర్, ఉపాధ్యాయురాలు ప్రజ్ఞ పాల్గొన్నారు

కొండ్రెడ్డి చెరువులో తాత్కాలిక రేషన్ షాప్ ఏర్పాటు రాజాపేట, మార్చి 9 : ప్రభాతవార్త రాజాపేట మండలంలోని కొండ్రెడ్డి చెరువులో సోమవారం తాసిల్దార్ ప్రదీప్, గ్రామ సర్పంచ్ ఉప్పరి నరేష్ తాత్కాలిక రేషన్ షాప్ ను సోమవారం ప్రారంభించారు. రేషన్ షాప్ ఏర్పాటుతో రేషన్ సరుకుల కోసం రెండు కిలోమీటర్ల దూరం కాలినడక వెళ్లడం తప్పిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్నాలను జయప్రదం చేయాలి :

**రాజాపేట మార్చి 9 ప్రభాతవా**

బీ జే పీ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు దేశ కార్మిక వర్గంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని ఇఫ్టూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ అన్నారు. సోమవారం నాడు రాజా పేట మండల కేంద్రంలో మార్చ్ 16,23 న జరిగే కలెక్టరేట్,హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నా పోస్టర్ లను శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు)ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,నాలుగు లేబర్ కోడ్ లను వచ్చే ఏప్రిల్ 1 నుండి మోడీ బీ జే పీ ప్రభుత్వం అమలుకు పూనుకున్నదని ఫలితంగా కార్మిక వర్గం భవిష్యత్,తమ జీవితాలు అంధకారం అవుతాయని ఈ విషయాన్ని బీ జే పీ ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. భారత కార్మిక వర్గంపై ఇంత కఠినంగా,దుర్మార్గంగా బీ జే పీ వ్యవహరించడం దారుణమని కార్మిక వర్గం మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకునేవరకు తీవ్రంగా పోరాడాలని,అందుకు ఇఫ్టూ జాతీయ కమిటీ పిలుపు మేరకు మార్చ్ 16 న దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ల ముందు,మార్చ్ 23 న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరత్వం పొందిన షాహిద్ భగత్ సింగ్, రాజగురు,సుఖ్ దేవ్ ల వర్ధంతి రోజున రాష్ట్ర లేబర్ కమిషనరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నాలను నిర్వహిస్తున్నామని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు బుగ్గ నరసింహులు, కోయ బాబు,గవ్వల బాలయ్య, బుగ్గ కొమురయ్య, దయ్యాల సిద్ధులు, బండి సిద్ధులు, యమ్మ బాలరాజు, ఎమ్మ బీరయ్య,దయ్యాల రవి,పుప్పాల మల్లయ్య, బైకని భిక్షపతి,మేక ఉపేందర్, కాలే నరసింహులు, కొజ్జిగ వీరయ్య,జూకంటి చంద్రయ్య,కొలిపాక బాలయ్య,బొద్దుల మహేష్, పి.కనకయ్య, యెర్రగోకుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన ఊరుకుచదివిన బడికి.. సేవ చేయడం నా బాధ్యత

**తుంగతుర్తి. మార్చి 9. ప్రభాత వా**

తాను పుట్టి పెరిగిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని పాఠశాల పూర్వ విద్యార్థి కత్తు రోజు కిరణ్ కుమార్ తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వెంపటి గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో సోమ వారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కత్తురోజు కిరణ్ కుమార్ తన కుమారులు వర్షిత్, విశ్రుత్ ల చేతుల మీదుగా విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్, బాక్సులు, ప్యాడ్లు వంటి పరీక్షలకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత కిరణ్ కుమార్ మాట్లాడుతూ...తన ఎదుగుదలకు కారణమైన గ్రామం, పాఠశాలను ఎప్పటికీ మరవనని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. నేను



కూడా ఈ స్కూలు పూర్వ విద్యార్థినని, కష్టపడి చదివి ఈరోజు ఉన్నత స్థానంలో ఉన్నానని నేను ఎల్లప్పుడు పుట్టిన ఊరుకు, విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు ఇలాంటి సహాయ సహకార అవసరమన్న ముందు ఉంటానని తెలియజేశారు. 10వ తరగతి విద్యార్థులు 530 మార్కులు పైబడి సాధించిన వారికి పై చదువులకు రూ .10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యం. శ్రీనివాస్, ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పి.వీరమల్లు, జి.సుచిత, యం. సురేందర్ రావు, పి.ప్రేమ్ కుమార్, వి.బాలయ్య, టి. వెంకటేశ్వరరావు, యం. నర్సయ్య, యస్.పద్మ, జ్యోతి, ప్రశాంతి. పాల్గొన్నారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మోతె, మార్చి 9 ప్రభాతవార్త..**



మండల పరిధిలోని విభలాపురం ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలులు అనురాధ , ఉష శ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్ష ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

**తుంగతుర్తి. మార్చు 9. ప్రభాతవార్త.**

నెట్వర్క్ ఆధ్వర్యంలో ఈనెల 15 న దంతాలపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న భీమ్ దీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వేరో సూర్యాపేట జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య పిలుపునిచ్చారు. సోమవ్నార ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం మరియు రాజ్యాంగ విలువలను బలోపేతం చేయాలనే లక్ష్య ంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (ఐపీఎస్, వీఆర్ఎస్) పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు, యువత, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**భువనగిరి రూరల్ మార్చి 9 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు బూసి మహేష్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ సాక్షి గా దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయంతో పాటు మూడు ఎకరాల సాగు భూమిని ఇవ్వాలన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలలో 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్ కు 15 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. తోళ్ల పరిశ్రమ శాఖకు 10 వేల కోట్ల రూపాయలు కేటాయించి లీడక్యాప్ భూములను పరిరక్షి ంచుటకు చైర్మన్ ను నియమించి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య, నియోజకవర్గ ఇన్చార్జి బోట్ల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘ్గ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఇటికాల శ్రీనివాస్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నూతనకల్.. మార్చి ప్రభాతవార్త.**



.మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల, రాజకీయ నాయకుల, మండల అధికారుల వేషధారణలు ధరించి అలరించారు. ఎంపీ గా అనంతుల చరణ్, ఎమ్మెల్యే అనంతుల రిషిక, కలెక్టర్ కళ్లెం స్వాతి, డిఇఓ అనంతుల మన్విత, ఎంఈఓ కొమ్మనబోయిన స్నిగ్ధ, ఎమ్మార్వో ఇరుగు శాన్విక్, ఎంపీడీవో పొదిల జ్యోత్స్న, హెచ్ఎం గా కొండ దేవాంష్ లు పాత్రలు పోషించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనంతుల కళావతి, శ్రీరామ మాధవి, యాస జ్యోతి, సామ సవేందర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలు

**జాజిరెడ్డిగూడెం, మార్చి 09(ప్రభాత వార్త)ః**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని(మార్చి08) పురస్కరించుకొని అర్వపల్లి గ్రామపంచాయతీలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలను సోమవారం ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాయిని కలమ్మ, నోముల కార్తీక్, మామిడి మల్లేష్, మేడి సంపత్, చిన్నపాక మానస, అంకిరెడ్డి ప్రవీణ్, మాతంగి రేణుక పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరాబోయిన మహారాజు, కుంభం వెంకన్న, నీలం రామకృష్ణ, నీలం సత్యనారాయణ, తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బింగి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి సురేష్, వేముల మధు మరియు గ్రామస్తులు హాజరయ్యారు.

## మధ్యాహ్న భోజనంపై నిరంతరం నిఘాప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాఠశాలల తనిఖీలు

**విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత పరీక్షి ంచాలిమెనూ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కఠినంగా పర్యవేక్షి ంచాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ప్రత్యేక అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లాలో మొత్తం 691 ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిరోజూ ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ ప్రకారం వంట జరుగుతుందా లేదా అన్నది పరిశీలించాలని సూచించారు.

అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాల్సిన బాధ్యత పాఠశాలలపై ఉందని కలెక్టర్ తెలిపారు. వంట సరుకులు, కూరగాయలు నాణ్యతతో ఉండేలా చూసుకోవాలని, వంటగదులు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా పాఠశాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా లోపాలు కనిపిస్తే వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆయన సూచించారు.



## జడ్పీహెచ్ఎస్ పర్సాయపల్లిలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**జాజిరెడ్డిగూడెం మార్చి 09 (ప్రభాత వార్త):**

జడ్పీహెచ్ఎస్ పర్సాయపల్లి పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి పాఠశాల నిర్వహణలో పాల్గొన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థి మాలోతి భరత్ ప్రధానోపాధ్యాయుడిగా పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేసి మెమెంటోలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఏ శశి, లక్ష్మీ ్మనారాయణ, రాము, సురేష్, సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయినులు దండ సుభాషిని, పరకాల గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలి



చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త.

.వంట గ్యాస్ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని, గ్యాస్ ధరలతో సామాన్యుడిపై గుది బండ అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య అన్నారు. సోమవారం రోజున కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు జరిగిన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశం కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఉజ్వల వంటి సంక్షేమ పథకాల విజయం అని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం, ఉజ్వల పథకం లబ్ధిదారులను కూడా విడిచిపెట్టకుండా గృహ అవసరాల గ్యాస్ వినియోగదారులపై 60 రూపాయలు గ్యాస్ సిలిండర్ ధర పెంపు క్రూరమైనదని విమర్శించారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరపై పెంచిన 115 రూపాయల పెంపు కూడా చివరికి వినియోగదారులపై పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్య అవసర ధరల పెరుగుదల క్షీణిస్తున్న వాస్తవ ఆదాయాలతో కుంగి పోతున్న మధ్యతరగతి, శ్రామిక, ప్రజలపై ఈ గ్యాస్ ధరలు పెంపు మరింత భారాన్ని మోపుతాయని విమర్శించారు.. గ్యాస్ సిలిండర్లపై పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని వదులుకోవడానికి ప్రభుత్వం నిరాకరించడం వారి ప్రజా వ్యతిరేక స్వభావాన్ని బహిర్గతం చేస్తుందని విమర్శించారు. పశ్చిమాసియా యుద్ధ వివాదం ఈ గ్యాస్ ధరల పెంపునకు కారణమని మోడీ ప్రభుత్వం సమర్థించుకోవడం దాన్ని స్వయంకృత అపరాధాన్ని కప్పిపుచ్చుకోవడానికి క్రూరమైన ప్రయత్నం తప్ప మరొకటి కాదని అన్నారు. నిజానికి ఇది ట్రంప్ ప్రభుత్వ యుద్ధోన్మాద విధానాల ముందు మోడీ ప్రభుత్వం లొంగిపోవడం దేశ ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తూ అమెరికా ఆధిపత్య ప్రయోజనాలకు సేవ చేయడానికి మోడీ ప్రభుత్వ సంసిద్ధతను ప్రతిబింబిస్తుందని విమర్శించారు.గ్యాస్ ధర పెంపు చర్యను ప్రతీకటించడానికి ఆర్థిక, సార్వభౌమత్వాన్ని, ప్రభుత్వం దౌత్యపరమైన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ఉంటే ఉద్యమం మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి , జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వా రి రామేశ్వరి, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, తూర్పునూరు మల్లేశం, ఎండి రేష్మ ,భావండ్లపల్లి స్వామి, కందగట్ల ఆనంద్, చికూరు ఈ దయ్య ,గుణమోని ఐలయ్య, మోగదాల రాములు, పెంటయ్య ,పాల్గొనడం జరిగింది

చౌటుప్పల్



వార్త

## కళ్యాణోత్సవాలు ఏర్పాట్ల పరిశీలన

చౌటుప్పల్, మార్చి 9(ప్రభాతవార్త.



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు ముమ్మురంగా చేపట్టారు. సోమవారం వేడుకల ఏర్పాట్లను చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా బాలాజీ రామకృష్ణ దేవాలయం కమిటీ అధ్వర్యంలో ఈ నెల 15 న నిర్వహించడం జరుగుతుంది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని యొక్క కృపా కటాక్షములకు పాత్రులు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను దేవాలయ కమిటీ నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవా

భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ), ఇన్సూరెన్స్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేద విద్యార్థులకు నిత్యం ధరించే దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి, ఎల్ఐసి చౌటుప్పల్ శాఖ ఏబిఎం సత్యనారాయణ, భాస్కర్ రావు, అరుణ, మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మండల విద్యాధికారి ఎలికట్టె గురువారావు హాజరై విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి పి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే సరైన విద్యా బోధన ఉంటుందని అన్నారు. ఏబీఎం సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని మాట్లాడుతూ దాతృత్వం లేనివారు పేద వాళ్ళు అవుతారని, కోట్లు సంపాదించిన సహాయం చేసే గుణం ఉండాలని



తెలిపారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో పాఠశాలలో అసౌకర్యాలు లేకుండా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణ శివకుమార్, కార్యక్రమ సమన్వయకర్త కూరెళ్ళ సత్యనారాయణ,భాస్కర్, నరసయ్య, రాంబాబు నాగమణి జానకి, హేమలత, మాధవరెడ్డి, భాగ్యశ్రీ, శ్రవణ్ కుమార్,జనార్దన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శోభ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి

నడిగూడెం, మార్చి 9, ప్రభాతవార్త



:ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో పల్లె దవాఖాన ఆవరణ లో ఉన్న చెత్తను ఎత్తి డంపింగ్ యార్డ్ కు తరలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్,పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి,వార్డు సభ్యులు గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,షేక్ నాసియా రియాజ్,ఏఎన్ఎం రాధా,ఆశా కార్యకర్త సునిత, గ్రామస్తులు కత్తి విజయ్, శ్రీరాముల వెంకన్న,శ్రీరాముల సైదులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిగుండాల మహోత్సవంలో ప్రమాదం

..ఇద్దరు భక్తులకు గాయాలు

మోత్కూర్, మార్చి 09 ప్రభాతవార్త:



మోత్కూర్ పట్టణంలోని శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన అగ్నిగుండాల మహోత్సవంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్వామివారిని అగ్నిగుండాలు తొక్కించే సమయంలో భక్తుల మధ్య జరిగిన తోపులాటలో ఇద్దరు భక్తులు ప్రమాదవశాత్తు అగ్నిగుండంలో పడిపోయారు .అక్కడే భద్రతా ఏర్పాట్లలో ఉన్న పోలీసులు వెంటనే స్పందించి వారిని బయటికి లాగారు. ఈ ఘటనలో ఇద్దరికీ కాళ్లకు గాయాలు కావడంతో వెంటనే చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది.ఈ ఘటనతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త నెలకొనగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకుని కార్యక్రమాన్ని కొనసాగించారు. భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

..రామన్నపేట, మార్చి 9 ప్రభాతవార్త



మండలంలోని కక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పలు పాత్రలు పోషిస్తూ చూపరులను ఆకట్టుకున్నారు. ముఖ్యమంత్రిగా మర్రి దివ్య తన పాత్రను పోషించగా, విద్యాశాఖ మంత్రిగా మహాలక్ష్మి, ఎమ్మెల్యేగా నాగచరణ్, కలెక్టర్గా అఖిల, జిల్లా విద్యాశాఖ అధికారిగా సందీప్, మండల విద్యాశాఖ అధికారిగా పవన్ కళ్యాణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వరుణ్ సందేశ్ తమ పాత్రలను, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ హనుమంతరావు, ఉపాధ్యాయులు రాజన్ బాబు,భద్రయ్య, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావు లు బహుమతులను అందజేశారు.

## జైనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మధు గౌడ్

బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త:



మండలంలోని జైనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దూదల మధు గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మధు గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి అండగా ఉంటానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు అందేలా కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదేళ్ల జ్ఞాపకాలకు భావోద్వేగ వీడ్కోలు

గుండాల, మార్చి 9 ప్రభాతవార్త:

పదేళ్ల పాఠశాల ప్రయాణంలో ఏర్పడిన అమూల్యమైన స్నేహాలు, తల్లిదండ్రుల్లా మార్గనిర్దేశం చేసిన గురువుల బోధనలు, మధురమైన జ్ఞాపకాలుఒక వైపు అయితే ఇప్పుడు ఆ గడప దాటి వెళ్లాల్సిన సమయం వచ్చిందన్న భావోద్వేగం మరో వైపు నిలిచింది.గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో సోమవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ ఉప సర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మాధ్యమాల మోజులో పడకుండా తమ లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామిని దర్శించుకొన్న ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి





నిడమనూరు ప్రభాతవార్త మార్చి9

నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో పురాతనమైన యాదవుల ఆరాధ్య దైవం శ్రీ లింగమంతుల స్వామి ని ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సోమవారం దర్శించుకున్నారు లింగమంతుల స్వామి మూలవిరాట్ కళ్యాణ వేదికపై ఉన్న దేవతామూర్తులను ఎమ్మెల్యే దర్శనం చేసుకున్నారు. కళ్యాణ వేదిక వద్ద యాదవుల బేరి, డోలు, వాయిద్యాలు మోదీ ( వాయించి) భక్తులను అలరించారు. డోలు వాయిద్యమాతలకు ఎమ్మెల్యే వెంట ఉన్న స్థానిక నాయకులు కూడా ఓలింగా .. ఓలింగా అంటూ నాయకులు నృత్యాలు చేశారు. ఎర్రబెల్లిగుట్ట ప్రధాన ద్వారం వద్ద స్వామివారికి ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి, కానుకలు చెల్లించారు. గుంటుపల్లి వాసి ఓ భక్తుడు పిల్లలు పుట్టిన తర్వాత లింగస్వామి దగ్గర గుడిలో పడుకోబెట్టి ఓలింగా ఓలింగా అంటూ భక్తులు ప్రత్యేకంగా తమమొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర యువజన నాయకులు ఎడవల్లి వల్లబ్ రెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, నిడమనూర్ అంకతి సత్యం, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పోలే డేవిడ్, కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మెరుగు శ్రీనివాస్, నందికొండ మట్టారెడ్డి, బొమ్ము హరి, మొలక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన రన్ ప్రారంభించిన నందికొండ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 9

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశంతో సోమవారం ఉదయం 7 గంటలకు నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హిల్ కాలనీ మెయిన్ బజార్ వరకు నందికొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్ జెండా ఊపి 5కే రన్ ను ప్రారంభించారు. అనంతరం హిల్ కాలనీ మెయిన్ బజార్ లో మానవహారం చేశారు. సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చైర్ పర్సన్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పారిశుద్ధ్యన్ని పెంపొందించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో మోలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నామని 99 రోజులు పాటు ఈ ప్రత్యేక కార్యచరణ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలందరూ కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్, కౌన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది ,పారిశుద్ధ్య సిబ్బంది, స్థానిక యువతి యువకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్గొండ జిల్లాలో 5 కే రన్ ప్రారంభం

.నల్గొండ .ప్రభాతవార్త. మార్చి 9

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం అమలులో భాగంగా సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల మైదానం నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన 5 కే రన్ ను నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అందువల్ల ప్రతి ఒక్కరూ వారి వారి ఆరోగ్యాలపై దృష్టి సారించాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ఇంట్లో కాకుండా, బయటకు వచ్చి వాకింగ్ లేదా వ్యాయామం చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారు ఆ పథకాల లబ్ధి పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణ ప్రణాళికను చేపట్టిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకుప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం , ప్రభుత్వ పథకాల్ని ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఖిఖిఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదు. ఆరోగ్యం బాగుంటే అన్ని బాగుంటాయిఖిఖి




అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం చాలామంది లైఫ్ స్టైల్ సమస్యలతో బాధపడుతున్నారని, వాటిని దూరం చేసుకోవడానికి ఫిట్‌నెస్ అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని, ప్రతిరోజూ శక్తి మేరకు నడక లేదా వ్యాయామం చేయాలని సూచించారు. 5 కె రన్ ను ఎన్జీ కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు కొనసాగించారు. అనంతరం మానవహారం నిర్వహించి రన్ లో పాల్గొన్న వారితో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు పెరిక స్వాతి , మామిడి కార్తీక్ డాక్టర్ పుల్లారావు, ప్రజాప్రతినిధులు, యువత అధికారులు. మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

భువనగిరి రూరల్ మార్చి 9 ప్రభాతవార్త

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన భువనగిరి మండలం చీమల కొండూరు సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ముస్తాలపల్లి గ్రామానికి చెందిన గాదం మధు (32) భువనగిరి నుండి మోటార్ సైకిల్ పై ముస్తాలపల్లికి వెళ్తుండగా చీమల కొండూరు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలు కాగా స్థానికుల సమాచారంతో 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## తెలుగు సాంస్కృతిక ప్రతీక నాటక రంగం మండల చైర్మన్ సుఖేందర్ రెడ్డి



మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త

భావి తరాలకు తెలిసేలా కళలు, సాహిత్యం, జానపదాలను రక్షి ంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి స్థానిక కళభారతి ఆడిటోరియంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటక, పద్య నాటిక, సాంఘిక నాటక నృత్యోత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరానికి నాటి కళల, సాంస్కృతిక విషయాలు తెలిసేలా విశధికారించాలని కోరారు. కళలను పునరుజ్జివింప చేయాలని కోరారు. కళల అభివృద్ధికి పాటుపడుతున్న కళాకారులను అభినందించారు. దశలవారీగా అన్ని హంగులతో ఆడిటోరియం నిర్మించామన్నరు. సూర్యాపేట, నల్లగొండ ఆడిటోరియం సక్రమంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ వారికి నిర్వహణ బాధ్యత ఇచ్చామ్మన్నారు. మునిసిపల్ గాని ప్రభుత్వం గాని నిర్వహించాలని శాఖ డైరెక్టర్ ను కోరుత్తామ్మన్నారు. ఏ ఉద్దేశ్యంతో నిర్మించామో ఆ ఉద్దేశ్యం పూర్తి చేయాలని కోరారు.

## పశువుల్లో గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 09 ప్రభాత వార్త:

జిల్లాలోని అన్ని పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను అన్ని గ్రామాలలోని 3 లక్షల పశువులకు మార్చి 10 వ తేది నుండి ఏప్రిల్ 9 వ తేదీ వరకు నెల రోజుల పాటు ఈ టీకాలు వేయటం జరుగుతుందని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డా. జి.వి రమేష్ తెలియ చేశారు. దీని కోసం జిల్లా లోని పశు వైద్య సిబ్బంది మరియు గోపాల మిత్రులు 80 బృందాలుగా ఏర్పడి, అన్ని గ్రామాలలో టీకాలు చేస్తారు. టీకాలు నాడు చేసిన వివరాలను భారత్ పశుధన్ యాప్ లో నమోదు చేస్తారు.

**ఇది ఒక వైరస్ వల్ల వచ్చే అత్యంత అంటువ్యాధి.**

ఈ వ్యాధి ని ఫుట్ అండ్ మోత్ డిసీజ్ లేదా గాలి కుంటు వ్యాధి అని పిలుస్తారు. ఈ వ్యాధి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు మరియు పందులలో వస్తుందిఈ వ్యాధి బాధిత జంతువుల లాలాజలం, ముక్కు స్రావాలుపాదాల గాయాల నుండి వచ్చే ద్రవం, కాలుషతమైన మేత, పరికరాల ద్వారా కూడా వ్యాపిస్తుంది.

**వ్యాధి లక్షణాలు**



అధిక జ్వరం (104-106!!నీ వరకు), నోటిలో బుడగలు / పుండ్లు, నాలుకపై గాయాలు, పెదవులు, దంతాల దగ్గర బ్లిస్టర్లు, పాదాల మధ్య గాయాలు, నడవలేక కుంటడం, ఎక్కువ లాలాజలం కారడం, పాలు తగ్గడం వంటి లక్షణాలు కనిపించడం మరియు దూడల్లో అకస్మాత్తుగా మరణం కూడా జరుగుతుంది.వ్యాధి చికిత్స వ్యాధికి ప్రత్యేకమైన వైరస్ మందు లేదు. లక్షణాల ఆధారంగా చికిత్స చేస్తారు. గాయాలకు పొటాషియం పెర్మాంగనేట్ నీటితో కడగడం,యాంటీబయాటిక్స్, నొప్పి నివారణ మందులు, విటమిన్ బి కాంప్లెక్స్ ఇవ్వడం మరియు పశువులకు మృదువైన మేత ఇవ్వడం చేయాలి.వ్యాధి నివారణ ఎఫ్ఎండి టీకా (వ్యాక్సిన్) చేయటం వలన ఈ వ్యాధిని నివారించవచ్చు. ఎఫ్ఎండి టీకా ను ప్రతి 6 నెలలకు ఒకసారి వేయాలి. కావున రైతులు ఈ సదావకాశాన్ని వినియోగించవలసిందగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని అన్ని గ్రామాలలో పూర్తి స్థాయిలో పశువులకు టీకాలు చేయించే విధంగా సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా ఆంజనేయులు జన్మదిన వేడుకలు

....చింతపల్లి మార్చి 9 ప్రభాతవార్త

:మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, గ్రామ 1వ వార్డు మెంబర్ వందనపు ఆంజనేయులు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై ప్రత్యేకంగా తీసుకొచ్చిన కేక్లను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంజనేయులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని పలువురు ఆకాంక్షి ంచారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుండి ప్రజల సమస్యలు పరిష్కారించాలని తెలిపారు. రాజకీయ పరంగా ఇంకా ఉన్నత స్థాయిలో గొప్ప గొప్ప పదవులు అనుభవించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, టీపీసీసీ రాష్ట్ర నాయకులు సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ ఎస్కె సలీం, గ్రామశాఖ అధ్యక్షులు గోవిందు రవి కుమార్, చెట్లపల్లి హరి ప్రసాద్, వీకే శ్రీను, యాచారం శ్రీను, కంచుకట్ల సాయి ప్రసాద్, అన్వర్,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు...



## ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.**

సూర్యాపేట, మార్చి09, ప్రభాతవార్త:



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని, కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం సందర్శిస్తానని, ఫైల్స్ సరిగా లేకపోయినా, శుభ్రంగా ఉండని కార్యాలయాల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగాకలెక్టర్ ,ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 24 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారి 5, డి ఆర్ డి ఏ 8, వైద్య ఆరోగ్య శాఖ అధికారి 3, మిగిలిన 41 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 83 దరఖాస్తులు, వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్, సంక్షేమ అధికారులు నర్సింహారావు, నరసింహ, శంకర్ జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

## ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రజల సమస్యలను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన 46 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు అత్యంత బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని పెండింగ్ లేకుండా పరిష్కరించాలి అని సూచించారు.ప్రజావాణిలో వచ్చిన అర్జీలలో రెవెన్యూ శాఖకు 24, గ్రామీణాభివృద్ధి శాఖకు 5, మున్సిపాలిటీకి 4, హౌసింగ్ శాఖకు 2, జిల్లా పోలీసు కార్యాలయానికి 2, డివిజనల్ పంచాయతీకి 2 దరఖాస్తులు వచ్చాయి. అలాగే సర్వే భూములు, జిల్లా సంక్షేమ శాఖ, ప్రత్యేక అభివృద్ధి సంస్థ, నీటిపారుదల శాఖ, రవాణా సంస్థ, విద్యాశాఖ, రహదారులుభవనాల శాఖలకు ఒక్కొక్కటి చొప్పున అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, గ్రామీణాభివృద్ధి శాఖ జిల్లా అధికారి టి.నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి ఏర్పాటుకు జాప్యం ఎందుకు

**యాదగిరిగుట్ట మార్చి09 (ప్రభాతవార్త ):..**

అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందినప్పటికీ కార్యరూపం దాల్చని వైనం .. పెరుగుతున్న ఆశాబహుల సంఖ్య కత్తి మీద సాము ల మారిన ధర్మకర్తల మండలి ఏర్పాటుతమదైన శైలిలో ముందుకు వెళుతున్న ఉమ్మడి జిల్లా మంత్రులు యాదగిరిగుట్ట నరసింహస్వామి దేవస్థానం లో ధర్మకర్తల మండలికి అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందినప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. యాదగిరిగుట్ట నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం 1250 కోట్లను వెచ్చించి ఆలయాన్ని 1000 ఎకరాలలో పునర్నిర్మాణం చేసి సప్త రాజగోపురాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా ఉండే విధంగా ఆలయాన్ని నిర్మాణం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖలో నిజాం కాలం నుండి అనగా 1960 నుంచి ధర్మకర్తల మండలి ఏర్పాటుకు బీజం పడింది. అయితే యాదగిరిగుట్ట దేవాలయానికి రోజురోజుకు ఆదాయం పెరుగు తుంది. భక్తుల రద్దీ కూడా పెరుగుతున్న నేపథ్యంలో ధర్మకర్త మండలికీ తీవ్ర పోటీ నెలకొంది. దీంతో యాదాద్రి ధర్మకర్తల మండలి ని ఏర్పాటు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేసింది. ఈ ధర్మకర్తల మండలి లో చోటును సంపాదించుకోవడానికి అనేకమంది వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మండలిలో చోటు కోసం ఏకంగా సీఎం స్థాయి వరకు పైరవీలను,ప్రదక్షిణాలను, ముమ్మరం చేశారు.యాదగిరిగుట్ట దేవస్థానానికి 2008 నుంచి 2010 వరకు ధర్మకర్తల మండలి ఉంది. మళ్లీ అప్పటినుండి ఇప్పటివరకు అనగా 16 సంవత్సరాల కాలం ధర్మకర్తల మండలి లేక ఈవో పాలనలోనే కొనసాగింది. దీంతో యాదగిరిగుట్ట దేవస్థానంలో ఎన్నో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖలో కొన్ని సవరణలు చేసి కొత్త చట్టం ప్రకారం 18 మందిని ఈ ధర్మకర్త మండలి లో తీసుకోవాలని నిర్ణయించారు. ఇందులో ఎనిమిది మందిని ప్రభుత్వపరంగా తీసుకొని మిగతా వారిని ఆధ్యాత్మిక,వ్యాపార, ఉద్యోగ, రంగాలలో ఉన్నటువంటి వారిని తీసుకొని అవకాశం ఉంది అనే మాటలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల నుండి కొంతమందిని ఈ ధర్మకర్తల మండలిలో తీసుకుంటే యాదాద్రి ఆలయం అంతర్జాతీయ స్థాయికి వెళ్లే అవకాశం కూడా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.ఇదిలా ఉండగా



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలోనే యాదాద్రి దేవస్థానానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేస్తామని ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ ఇప్పటివరకు యాదాద్రి దేవస్థానానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయక పోవడంపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇందులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న కీలకమైన రాజకీయ నాయకులు మంత్రులు తమ ఆధిపత్యం కోసం యాదగిరిగుట్ట దేవస్థానంలో ధర్మకర్తలుగా తమ వారే ఉండాలనే ఉద్దేశంతో ధర్మకర్తల మండలి ఏర్పాటుకు జాప్యం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ధర్మకర్తల మండలి బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందినప్పటికీ కార్యాచరణ దాల్చలేకపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మొత్తానికి యాదాద్రి దేవస్థానంలో ధర్మకర్తల మండలి ఏర్పాటు ఉమ్మడి జిల్లా మంత్రులకు కత్తి మీద స్వాముల మారింది. అయితే ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదగిరిగుట్టను సందర్శించి నప్పుడు త్వరలోనే ధర్మకర్తల మండలి ని ఏర్పాటు చేస్తామని తెలిపినప్పటికీ నెలలు గడుస్తున్నా అడుగులు ముందుకు పడటం లేదు అనే మాటలు వినిపిస్తున్నాయి. స్థానిక నేతలే కాకుండా ఇతర జిల్లాల ముఖ్య నేతలు సైతం యాదగిరిగుట్ట ధర్మకర్తల మండలి లో చోటు కోసం తీవ్ర ప్రయత్నాలు చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. మొత్తానికి యాదగిరిగుట్ట దేవస్థానంలో అవినీతి ఆరోపణలు తగ్గాలంటే త్వరలోనే ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రభుత్వ రోడ్డు భవనాల అతిథి గృహానికి శంకుస్థాప



**సూర్యాపేట టౌన్, మార్చి 09, ప్రభాతవార్త:**

సోమవారం సూర్యాపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారులు మరియు భవనముల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా 10 కోట్లతో నిర్మించనున్న రోడ్లు, భవనముల అతిథి గృహం (గెస్ట్ హౌస్) ను రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్, తహసిల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడికి చెక్

**ముందస్తు ప్రణాళికతో తాగునీటి సరఫరా పటిష్టం**

**మల్లన్నసాగర్ ,ఘన్‌పూర్ పనులు వేగంగా పూర్తి చేయాలి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

రానున్న వేసవి సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిపై ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, హెచ్‌ఎండబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు రూ.210 కోట్లతో మంజూరైన తాగునీటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క గ్రామం లేదా నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అధికారులు అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షి స్తూ, సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు చేపట్టాలని సూచించారు.తాగునీటి సరఫరా కోసం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ఎక్కడైనా నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న చేతి పంపులు, సింగిల్ ఫేజ్ మోటర్లు, త్రీ ఫేజ్ మోటర్లు, ఓపెన్ వెల్స్ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్.ఈ కృష్ణయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకరన్, పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ బీజీఎం శశాంక్తో పాటు సంబంధిత శాఖల



## చీపురు పట్టి.. శుభ్రం చేసి



చిట్యాల రూరల్, మార్చి 09, ప్రభాతవార్త

:ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం చిట్యాల మండలంలోని ఏపూర్ మరియు వెంబావి గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పల్లె ప్రకృతి వనం, అలాగే వెంబావి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం పరిసరాలను శుభ్రం చేశారు. ఏపూర్ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్, వెంబావి సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న గౌడ్ చీపుర్లు పట్టి పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులతో కలిసి చెత్తను తొలగిస్తూ పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని సూచించారు. స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణానికి అందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేశగాని మల్లేష్, వార్డు సభ్యులు సునీత, సురిగి స్వప్న, పాలెం శ్రీకాంత్, వలిగొండ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

### -చిన్న పిల్లలకు టీకాలు వేయించాలి

### -పుట్టిన పసిపాపకు ముర్రిపాలు పట్టించాలి

దుగ్గొండి, మార్చి 9, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చూస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బిపి, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవిలో బయటకు వెళ్లే ముందు తలకు తలపాగా చుట్టుకుని వెళ్లాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, సిహెచ్‌ఓ సలోమి, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మీ, ఏఎన్ఎంలు రజిత, సునీత, కత్తి సరస్వతి, ఆశాకార్యకర్తలు సునీత, ఉల్లెరావు జయశ్రీ, నిర్మల, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

నెక్కొండ, మార్చి 9, ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అడిషనల్ డీఆర్డీఓ రేణుకా దేవి అన్నారు. సోమవారం భారతీ మండల సమావేశం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రోత్సాహకాలను మరియు పథకాలు సమర్థవంతంగా వినియోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ప్రతిభ కనబరిచిన వివోఏలు, గ్రామ సంఘాలకు, మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య కోశాధికారి స్వప్న, ఏపిఎంలు కిరణ్ కుమార్, రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్య, మండల సమాఖ్య పాలకవర్గం, సీసీలు, సిబ్బంది, గ్రామ సంఘ అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబాన్ని పరామర్శ

దుగ్గొండి, మార్చి 9, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బండారి లక్ష్మీ గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం మృతురాలి కుటుంబాన్ని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దండు నర్సయ్య ప్రార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. భర్త కొమురయ్యను ఓదార్చారు. ఈ పరామర్శలో దండు రవి, రమేష్, రాజేందర్, సంపత్, కుమ్మరికుంట్ల రాంబాబు, ఎద రాజు, దండు రాములు, బాలయ్య, శంకర్, రాజు, నవీన్, రమేష్, అనిల్, సాంబయ్య, రాజేందర్, శంకర్, రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు




చిట్యాల రూరల్, మార్చి 09, ప్రభాతవార్త :

సమాజంలో ప్రస్తుతం మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నాతి నీరజ కిరణ్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి సేవలందించిన మాజీ మహిళా సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రస్తుత ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, విబికేలు, ఫీల్డ్ అసిస్టెంట్, వెటర్నరీ మహిళా సిబ్బందితో పాటు గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అంతటి స్వప్న, వివిధ హోదాల్లోని గ్రామ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మీసేవ, ఆధార్ నమోదు కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.




మునుగోడు మార్చి 09 ప్రభాత వార్త

మండలంలో ఉన్నటువంటి మీసేవ, ఆధార్ నమోదు కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని, ప్రభుత్వ సర్వీస్ పేరుతోటి పేద ప్రజల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానిక తహశీల్దార్ నరేష్ కి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ మీసేవ మరియు ఆధార్ నమోదు కేంద్రాలలో ఏదేని ఒక పనికి సంబంధించి ప్రభుత్వపరంగా సర్వీస్ రుసుము నిర్ణయించినప్పటికీ మీసేవ మరియు ఆధార్ నమోదు కేంద్రాల నిర్వాహకులు సర్వీస్ పేరుతోటి పేద ప్రజల దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. కొత్త ఆధార్ నమోదుకు సంబంధించి ప్రభుత్వపరంగా ఎలాంటి రుసుము తీసుకోకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఒక్కొక్కరి దగ్గర రెండు వందల రూపాయలు చొప్పున సర్వీస్ చార్జ్ వసూలు చేస్తున్నారని అన్నారు. ఆధార్ కార్డులలో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రంగా మార్చడానికి పెద ప్రజలు మీసేవ మరియు ఆధార్ నమోదు కేంద్రాలను ఆశ్రయిస్తున్నప్పటికీ నిర్వాహకులు పేద ప్రజలను ఆసరాగా చేసుకుని వారి దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. మీసేవ కేంద్రాలలో కొన్ని సర్వీసు పనులు కొన్ని దినాలలో పూర్తి అవ్వాలని అంతేకాకుండా వాటికి ఎంత రుసుము తీసుకోవాలి అనేది ప్రభుత్వమే ఒక నిబంధన పెట్టినప్పటికీ ఆ నిబంధనను తుంగలో తొక్కి మీకు తొందరగా కావాలంటే అధికంగా మరికొన్ని డబ్బులు ఇస్తే మేము తొందరగా పూర్తి చేస్తామని అమాయకమైన ప్రజలకు చెబుతూ, వారిని మోసం చేస్తూ, అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇదంతా జరుగుతున్నప్పటికీ కూడా రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం సరైనటువంటి పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా అధిక డబ్బులు వసూలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి మీసేవ మరియు ఆధార్ నమోదు కేంద్రాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను కోరారు. లేనిపక్షంలో ఉన్నత అధికారులకు దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు తమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొడ్డుపల్లి నరేష్, మండల నాయకులు మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



చిట్యాల రూరల్, మార్చి 09, ప్రభాతవార్త :

నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేసి చిన్నకాపర్తిని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు, ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. వ్యాపారస్తులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించే కరపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమానికి నల్లగొండ జిల్లా మహిళా సంఘాల సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి హాజరై మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రతను పాటించడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పారిశుద్ధం లోపించడమే కాకుండా పర్యావరణంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు. ఎక్కడైనా చెత్త కనిపిస్తే దానిని తీసి నిర్ణీత ప్రదేశంలో వేయాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనంలో చెత్త వేయాలని గ్రామ ప్రజలను కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ ఒకసారి వినియోగించి వదిలివేసే ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి స్వస్తి చెప్పి, వాటికి బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం, సహకారంతోనే ప్లాస్టిక్ మహమ్మారిపై విజయం సాధించగలమని తెలిపారు. తద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు ఈరమళ్ళ దయాకర్, దేశపాక మధు, పెర్క నాగరాజు, నాయకులు పల్లపు ప్రశాంత్, కారోబార్ రుద్రారపు వెంకన్న, మహిళలు పొలిమేర సౌజన్య, బొజ్జ జంగమ్మ, ఆవుల మమత, ఆవుల రేణుక, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేరుస్తూ.. ఆదర్శంగా నిలుస్తూ..



చిట్యాల రూరల్, మార్చి 09, ప్రభాతవార్త :

సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామానికి చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తామన్న హామీని అమలు చేస్తూ తాజాగా ఓ యువతికి వివాహ కానుకను అందజేశారు. ఇటీవల వివాహం జరిగిన గ్రామానికి చెందిన నూతి శ్రీను కుమార్తె జ్ఞానేశ్వరి అనే యువతికి ఆడపిల్లకు వివాహ కానుక పేరిట రూ.10,016లను ఆర్థిక సహాయంగా అందజేశారు. గ్రామ సర్పంచ్‌గా కాటం వెంకటేశంను గెలిపిస్తే గ్రామానికి చెందిన ప్రతి ఆడపిల్ల వివాహానికి రూ.10,016లు అందజేస్తామని శ్రీభూసమేత తిరుమలనాథ స్వామి దేవస్థానం చైర్మన్ ఒర్సు రాజ్‌కుమార్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీ మేరకు తాజాగా వివాహం జరిగిన యువతికి సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒర్సు సైదులు, వార్డు సభ్యుడు కురు యాదయ్య, ఏర్పుల నర్సింహ, గంటి నరేష్, నూతి వెంకటేశం, గంట్ల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభూ శివలింగమునకు ఏకాదశ రుద్రాభి షేకములు

**మేళ్ళచెర్వు మార్చి 09 ప్రభాతవార్త :**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్భముగా శ్రీస్వయంభూశివలింగమునకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిల్వఅర్చనలు, పంచామృత అభిషేకములు, మహాలింగార్చన, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కందిబండ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**మేళ్ళచెర్వు మార్చి 09 ప్రభాతవార్త:**

మండలములోని కందిబండ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం నేషనల్ సైన్స్ డే కార్యక్రమాలలో భాగంగా సైన్స్ ఎగ్జిబిషన్



20 చిత్రాల సైన్స్ రంగోలి ప్రదర్శన కార్యక్రమాలను మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ కందిబండ విద్యార్థులు సైన్స్ పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. విద్యార్థులకు బహుమతులను అంద చేసారు. 40రకాల సైన్స్ ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు అనిల్కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు షేక్ జాఫర్, ఉపాధ్యాయులు అడవిరాముడు, రోషిరెడ్డి, ఉపేంధర్రావు, బాలరాజు, క్రిష్ణకుమారితో పాటు స్థానిక పరిసర గ్రామాల పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవములు ప్రారంభం

**మేళ్ళచెరువు మార్చి 09 ప్రభాతవార్త:**

స్థానిక మైహోంఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయములో సోమవారం శ్రీవిష్వక్సేనారాధనతో 28వ ఏకోత్తర, సహస్ర, కలాషిభిషేక ప్రయుక్త కళ్యాణబ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా ఆరంభమ య్యాయి. గోపూజ నవకలశ, స్నపనము, శ్రీవిష్వక్సేనారాధన, పుణ్యాహావచనము, రక్షాబంధనము, మృత్సంగ్రహణము, అంకురారోపణము, ధ్వజాధివాసము, పంచామృతాభిషేకములు, సహస్రనామ కుంకుమార్చనలు, శ్రీవిష్ణు సహస్రనామపారాయణములు, మంగళహారతులు, నిత్యపూర్ణాహుతి, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, పల్లకీసేవలు, విశేషార్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు, శ్రీకుమారి, మునగాల రామమోహనరావు, అరుణ, నందనముడి శ్రీనివాసరావు, అనురాధ, శ్రీరామ్ ముడుంబై వెంకటక్రిష్ణమాచార్యులు, రంగనాధాచార్యులు, మధుసూదనాచార్యులు, రంగారాజ బట్టర్స్వామి, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతో పాటు శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్స్వామివారి శిష్యబృంధం పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

**హుజూర్ నగర్ రూరల్, మార్చి 09,ప్రభాతవార్త**

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని టిపిసిసి రాష్ట్ర నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ లు



అన్నారు.సోమవారం గోపాలపురం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన చైర్మన్, ధర్మకర్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించారు.ఆలయ చైర్మన్ గా వెలిశెట్టి ఆంజనేయులు, ధర్మకర్తలుగా నిడిగోండ అశోక్, చీకూరి శ్రీనివాస్, బండ్ల వెంకట్రాములు, మాసంపల్లి నాగరాజు, రెడపంగు రజితలు ప్రమాణస్వీకారం చేశారు. ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీకూరి అంజయ్య,మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య, మాజీ సర్పంచ్ చీకురి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ వీరబాబు, చీకురి రామయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరావు, చీకురి లింగయ్య ,నిడిగోండ భూషయ్య, కాసాని వెంకటేశ్వర్లు, నర్సింహారావు, సిద్దేల పుల్లయ్య, నాగబిక్షం, అనిల్, నర్సింహారావు, హనుమంతరావు, వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి

**నేరేడుచర్ల, మార్చి 9 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారించి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి అన్నారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తరువాత తొలిసారి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని వన మహోత్సవంకు వాటర్ సప్లై కోసం రూ. 3లక్షలు, నీటి ఎద్దడి తలెత్తకుండా వాటర్ సప్లై కోసం మెటీరీయల్ కొనుగోలు కొరకు రూ. 3లక్షలు, ప్రజలకు నీట ఎద్దడి తలెత్తకుండా వాటర్ సప్లై రిపేర్ల చేయడానికి, రోజువారీ లేబర్ను తీసుకొనుటకు రూ. 3లక్షలు, వీధి దీపాలు రిపేర్లు, డ్రైవులు, క్లాంపులు కొనుగోలు కోసం రూ. 3లక్షలు ఖర్చు అవుతున్నందుని తెలపగా సభలో అమోదించారు. అంతకముందు మూడవ వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ మా వార్డులో డ్రైనేజీలు సరిగా లేవని, విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని కోరారు. హుజూర్నగర్ ప్రధాన రహదారి నుంచి హిందు స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికి ఏవరైన మరణించిన సమమంలో వైకుంఠ రథంను ఎందుకుని ఆ రోడ్డు మీద నుంచి వెళ్లనివ్వడం లేదో తెలపాలని డిమాండ్ చేశారు. దీంతో స్పంధించిన చైర్మన్ పుర ప్రముఖులతో సమావేశం నిర్వహించి ఒక నిర్ణయం తీసుకుందామని తెలిపారు. మరి కొంత మంది కౌన్సిలర్లు మాట్లాడుతూ చాలా రోడ్లలో డ్రైనేజీలు, సీసీరోడ్లు లేవని, విద్యుత్ దీపాలు వెలగడం లేదని, కనీసం డ్రైనేజీ తీయడానికి పారిశుధ్య సిబ్బంది కూడా రావడం లేదని తెలిపారు. దీంతీ కమీషనర్ నాగరాజు మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది తక్కువగా ఉన్నందున సమస్య ఏర్పడుతుందని, కొంత మంది పారిశుధ్య సిబ్బందిని నియమించి సమస్యల పరిష్కారిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు రవిందర్, యారవ లక్షి ్మ, కొణతం మంజుల, నన్నెపంగ శ్రీను, తాళ్ళ లావణ్య, ఇంజమూరి శ్రీకాంత్, ఇంజమూరి వెంకటమ్మ, షేక్. షాహీన్ హుస్సేన్, కలీం మహ్మద్, బొలిశెట్టి లక్ష్మయ్య, ఆరూరి విజయలక్షి ్మ పాల్గొన్నారు.






# బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఘన సన్మానం..

**నేరేడుచర్ల, మార్చి 9 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలపొందిన కౌన్సిలర్లను సోమవారం బీఆర్ఎస్ సోషల్ మీడియా బృందం ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి, ఇంజమూరి వెంకటమ్మ, గూగులోతు రవీందర్ నాయక్, షేక్. షహీన, బీఆర్ఎస్ మద్ధతుతో గెలుపొందిన జనసేన పార్టీ కౌన్సిలర్ ఆరూరి విజయలక్షి ్మలను శాలవాలతో సత్కరించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలపైన తమ గొంతును వినిపించాలని కోరారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకులు ఇంజమూరి రాజేష్, చిట్యాల శ్రీను, మాజీ సర్పంచ్ నన్నెంపగ వెంకటలక్షి ్మ, నాయకులు జిలకర రమాస్వామి, మిడతపల్లి శ్రీను, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు లావుడ్యశ్రీను నాయక్ ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగ శేఖర్, మండల సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య ఉన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**నేరేడుచర్ల, మార్చి 9 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర




ప్రభుత్వం సరఫరా చేసిన పరీక్షా సామాగ్రిని సోమవారం ఎంఈవో బాలు నాయక్ స్థానిక ఎంఆర్సీ భవన్ లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చిన 305 కిట్లు వచ్చాయని వాటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, శ్రీనివాస్, పరుశరాములు, రవీందర్ రెడ్డి, రామానుజం, గురుకుల పాఠశాల సిబ్బంది, ఎంఆర్సీ, సీఆర్పీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 9, ప్రభాతవార్త :**

పురపాలక సంఘ ఆధ్వర్యంలో సోమవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మున్సిపల్ పరిధిలోని 13,15, 16 వార్డులలో నిర్వహించారు. జరిగినది. ఈ కార్యక్రమం లో భాగంగా వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు మెరుగు పరిచి ఎలక్ట్రానిక్ వేస్టేజీని సేకరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ లు చిన్న పంగు సావిత్రి గ ఎన్.సుజాత, సిహెచ్ భద్రమ్మ ఏఈ వినోద్, శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్ కార్యాలయ విభాగాధిపతులు,మెప్మా, ఇతర సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

